
# ఇస్లాం విజయము



**రచన**

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ

మసీహె మౌవూద్, మహ్దీ మాహూద్

అలైహిస్సలాం

# ఇస్లాం విజయం

రచన

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని

మసీహె మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం

అనువాదము

షేఖ్ ఇబ్రాహీమ్ నాసిర్ బి.ఏ.,బి.ఎడ్.

ప్రచురణ

నజారత్ నష్రో ఇషాఅత్

సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

# فتح اسلام

పుస్తకము పేరు: ఇస్లాం విజయం
కూర్పు : హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం
అనువాదము : షేఖ్ ఇబ్రాహీమ్ నాసిర్ బి.ఏ.,బి.ఎడ్.
ముద్రణ : 2022
ప్రతులు : 250
ముద్రణాలయం : ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్
ప్రచురణ : నజారత్ నష్రో ఇషాఅత్
ఖాదియాన్-143516, జిల్లా: గుర్దాస్‌పూర్,
పంజాబ్, ఇండియా.

**ఇతర వివరాలకు సంప్రదించగలరు**
www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in


Name of Book : **ISLAM VIJAYAM (FATEH ISLAM)**
Compiled By : Hazrat Mirza Ghulam Ahmad Qadiani Alaihissalam
First Edition : 2022
Copies : 250
Printed at : Fazl-e-Umar Printing Press Qadian
Published by : Nazarat Nashr-o-Isha'at
Qadian, 143516 Dist: Gurdaspur
Punjab, INDIA

# తొలి పలుకులు

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇస్లాం విజయం కొరకు ఈ పుస్తకములో ఎంతో విలువైన మార్గదర్శకాలు చేశారు. ఇందుకు ఐదు శాఖలను పరచియం కూడ చేశారు. (1) రచనలు. (2) కరపత్రములు (3) సత్యాన్వేషుల రాక పోకలు (4) ఉత్తరములు (5) బైఅత్ (ప్రతిజ్ఞ) చేసి సంస్థలో ప్రవేశించువారు.

హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదము తో ఈ పుస్తకమును తెలుగు భాషలో ప్రచురిస్తున్నాము. గౌ॥ షేఖ్ ఇబ్రాహీమ్ నాసిర్ నవాబుపేట గారు (జిల్లా మహ్బూబ్ నగర్, తెలంగాణ) దీనిని తెలుగులో అనువదించగా గౌ॥ ముహమ్మద్ అక్బర్ ముబల్లిఘ్ ఉపసంపాదకులు బద్ర్ తెలుగు వార పత్రిక, గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ ఇంచార్జి తెలుగు డెస్క్ గారలు పరిశీలించి, ప్రూఫ్ రీడింగ్ చేశారు. ఈ పుస్తక ప్రచురణలో సహకరించిన వారందరికి అల్లాహ్ తఆలా చక్కటి ప్రతిఫలము నొసంగుగాక! ఈ పుస్తకము పాఠక మహాశయులందరికి ఆధ్యాత్మికంగా ప్రయోజనము కలిగించుగాక!

*హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్*
*నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్*



**హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ**
**మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్**
**అలైహిస్సలాం**

# హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం (రచయిత పరిచయం)

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం 1835 ఫిబ్రవరి 13వ తేదీన భారత దేశములోని ఒక చిన్న పట్టణము ఖాదియాన్‌లో జన్మించారు. బాల్యము నుండే వారు దైవారాధన, దుఆలు (ప్రార్థనలు), పవిత్ర ఖుర్‌ఆన్‌తో పాటు ఇతర గ్రంథముల పఠనములో నిమగ్నమై వుండేవారు. అప్పుడు నలు వైపుల నుండి ఇస్లాంపై దాడులు జరుగుతున్నందున దాని దయనీయ స్థితిని చూసి తీవ్ర కలతకు గురయ్యేవారు. ఇస్లాం రక్షణతో పాటు దాని బోధనలను స్వచ్ఛమైన రీతిలో ప్రపంచములో వ్యాపింపజేయుటకు వారు (అ) సుమారు 90 కంటే అధిక పుస్తకములను రచించారు. వేల సంఖ్యలో ఉత్తరములు వ్రాశారు. అనేక ధార్మిక సంభాషణలు, చర్చలు జరిపారు. మానవులకు సృష్టికర్త అయిన అల్లాహ్‌కు మధ్య సంబంధమేర్పరచగల ధర్మము ఇస్లామ్ మాత్రమే అని, ఇస్లాంను అనుసరించి మానవుడు ప్రవర్తనల పరంగా, ఆధ్యాత్మిక పరంగా ఉన్నత స్థాయికి చేరవచ్చునని వారు తెలిపారు.

చిన్నతనము నుండే వారు సత్య, దివ్య స్వప్నములతో పాటు దైవ సంభాషణలతో సత్కరించబడిరి. 1889 మార్చి 23వ తేదీన అల్లాహ్ తఆలా అభీష్టము మేరకు బైఅత్ ప్రతిజ్ఞ పరంపరను ప్రారంభించి ఒక పవిత్ర సంస్థకు పునాది వేశారు. దైవ సంభాషణల లో క్రమంగా ప్రగతి సంభవించెను. కావున ప్రపంచమంతటా వివిధ నామములతో గుర్తింపు పొందిన ప్రపంచ సంస్కర్త వాగ్దత్త తానేనని అల్లాహ్ తఆలా ఆదేశముతో ప్రకటించుకొనిరి. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము అవతరించవలసిన మసీహ్, మహ్దీ తానేనని కూడ వారు ప్రకటించారు. ఇప్పుడు అహ్మదియ్య సంస్థ ప్రపంచ పటములోని 216 కంటే అధిక దేశములలో స్థిరంగా ఏర్పడినది.

1908 మే 26వ తేదీన వారు పరమపదించిన తర్వాత పవిత్ర ఖుర్ఆన్, ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము వారి (అ) అవతరణ లక్ష్యమును పూర్తి చేయుటకు ఖిలాఫత్ (ఉత్తరాధికాధిత్వ) వ్యవస్థ ప్రారంభమయ్యెను. ప్రస్తుతం వారి (అ) ఐదవ ఖలీఫాగా, అహ్మదియ్య జమాఅత్ (సంస్థ) వర్తమాన ఇమామ్ (అంతర్జాతీయ అధినేత)గా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ప్రస్తుతం లండన్ కేంద్రముగా విధులు నిర్వహిస్తున్నారు.

✪✪✪

# పుస్తక పరిచయం

(హజ్రత్ మౌలానా జలాలుద్దీన్ షంస్)

ఈ పుస్తకము 1891వ సం॥లో ముద్రించబడినది. అప్పుడు భారత దేశములో క్రైస్తవుల గట్టి ప్రచార కేంద్రములు ఏర్పాటయ్యెను. వారి ద్వారా కోట్ల సంఖ్యలో పుస్తకములు, కరపత్రములు ప్రచురించ బడుతుండెను. ఈసా మా దేవుడు. చివరి యుగంలో అతను ప్రభవించి ప్రపంచములోని జాతులన్నిటిపై రాజ్యమేలునని వారు ప్రకటిస్తుండెను. ఆంగ్ల పాలకులు తెర వెనుక నుండి సైతం ఈ మత వ్యాప్తికి సహకరిస్తుండిరి. 1888వ సం॥లో క్రైస్తవ మత ప్రచారకుల ఒక సభలో సభాధ్యక్షులు ఇట్లు ప్రకటించిరి.

“సాధారణంగా ఎంత వేగంగా భారత దేశములో జనాభా పెరుగుతుందో అంతకంటే నాలుగైదు రెట్లు ఎక్కువ వేగంగా ఈ దేశములో క్రైస్తవ మతము వ్యాపిస్తుంది. ప్రస్తుతం భారత దేశములో క్రైస్తవ మతస్తుల సంఖ్య పది లక్షలకు చేరుకున్నది.”

సారాంశమేమనగా మొత్తం పంజాబ్‌లో పాద్రీలు వ్యాపించి యుండిరి. నగరములు, పట్టణములు, గ్రామాలలో వారు క్రైస్తవ మత ప్రచారం చేస్తున్నారు. ఆసుపత్రులలో అధికారికంగా ప్రచారకులు నియమించబడిరి. స్త్రీ వైద్యురాళ్ళు చికిత్స మాటున ప్రజలపై క్రైస్తవ మత ప్రభావం వేస్తుండిరి. మత విశ్వాసాముల ఆధారంగా ముస్లిములను తమ మతంలోకి మార్చుటకు ఉ పయోగించిన పెద్ద అస్త్రం ఏమనగా ఈసా (అ) ఇప్పటి వరకు

ఆకాశములో బ్రతికే ఉన్నారు. చివరి కాలములో వారే ప్రపంచ మోక్షము కొరకు అవతరింతురు. కాని ముహమ్మద్ (సల్లం) తో పాటు ఇతర సందేశహరులందరు మృతి చెందారు. ఇప్పుడు వారెవరికి సహకరించలేరు. కావున బ్రతికి వున్న వారిని వీడి మృతులను ఆశ్రయించుట అవివేకమగును. ఈసా (అ) ఇప్పటికి బ్రతికి వున్నారనే విశ్వాసము ముస్లిములు కూడ కలిగి వుండిరి. ముస్లిములు వారిని పక్షులను పుట్టించేవారు, మృతులకు ప్రాణదాత, పరోక్ష విషయముల జ్ఞాని, అసహజ జీవి, గతము మాదిరిగానే ఇప్పటికి క్షేమంగా సజీవంగా వున్నారని, ఆకాశము నుండి వైభవోపేతంగా అవతరిస్తారని నమ్ముతు, నిరీక్షిస్తుండిరి. తమ ఆశయములు, ధార్మిక, ప్రపాంచిక పురోగతిని వారి రాకతో జోడించి వుండిరి. అందుకే ప్రపంచములో క్రైస్తవ మతమే ప్రజ్వరిల్లునని కొందరు విద్యావంతులైన ముస్లిం నాయకులు భావించసాగిరి. ఈ విధంగా ఇస్లాం పునర్వైభవము గురించి వారు పూర్తిగా నిరాశకు గురైరి.

ఇటువంటి నేపథ్యములో అల్లాహ్ తఆలా ముస్లిం సమాజమును కరుణించి హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాంనకు సువార్తవాణి ద్వారా ఇట్లు తెలిపెను.

"దైవ ప్రవక్త అయిన మరియమ్మ కుమారుడు మసీహ్ పరమపదించెను. అతని లక్షణములను అలంకరించుకొని నువ్వు అవతరించావు. ఇది అల్లాహ్ వాగ్దానము. కనుక నెరవేర్చబడెను."

(ఇజాలా ఔహామ్–రూహాని ఖజాయిన్ సంపుటి 3 పుట 402)

వారు అలైహిస్సలాం 1890వ సం॥ చివరలో ఫతహ్ ఇస్లాం (ఇస్లాం విజయం) అను పుస్తకమును రచించిరి. 1891వ సం॥ ఆరంభములో ఇది ముద్రించబడెను. ఇందులో హజ్రత్

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము వారిట్లు ప్రకటించిరి.

"అవతరించబోవు మసీహా ఈ విధేయుడే. కోరినచో స్వీకరించండి."

(ఫతహ్ ఇస్లాం–రూహాని ఖజాయిన్ సంపుటి 3 పుట 10)

వారు అలైహిస్సలాం ఇంకా ఇట్లనిరి.

"సిలువ (అసత్య) విశ్వాసమును తునాతునకలు చేయుటకు మసీహ్ పేరున ఈ విధేయుడు పంపబడెను. కనుక సిలువ (అసత్యమును) ధ్వంసము చేయుటకు, పందులను హతమార్చుటకు నేను పంపబడ్డాను."

(ఫతహ్ ఇస్లాం–రూహాని ఖజాయిన్ సంపుటి 3 పుట 11, సూచిక)

వారు అలైహిస్సలాం ఇంకా ఇట్లనిరి.

"ఇప్పుడు ముస్లింలారా వినండి ! శ్రద్ధగా వినండి ! ఇస్లాం పవిత్ర భావాలను అడ్డుకొనుటకు క్రైస్తవ జాతి వినియోగించిన మెలికలు తిరిగిన అపనిందలు, కపటముతో నిండిన మోసములను వ్యాపింప జేయుటకు ప్రాణాలర్పించి, ధనమును నీటి వలె ప్రవహింపజేసి ప్రయత్నించబడెను. వారుపయోగించిన సిగ్గుమాలిన మార్గాలను ఇచ్చట ప్రస్తావించక పోవడమే మంచిది. ఇవన్నియు క్రైస్తవ జాతులు, తస్లీస్ (అనగా తండ్రి, కుమారడు, పవిత్రాత్మ) రక్షకుల వైపు నుండి చేయబడిన మంత్ర తంత్ర కార్యము లకు ఎదురుగా అల్లాహ్ తన మహిమల శక్తి గల హస్తము చూయించి ఈ మహిమ వలన ఆ మంత్ర తంత్రమును తునాతునకలు చేయునంత వరకు అమాయక హృదయములకు విముక్తి కలుగుట అసాధ్యము. కనుక ఈ మంత్ర తంత్రమును రూపుమాపుటకు ఈ కాలపు సత్యమైన ముస్లింలకు తమ ఈ

దాసునికి తమ దైవబోధ, వచనములు, తన గొప్ప శుభములతో గౌరవించి తన సున్నితమైన విద్యలతో సంపూర్ణ భాగ్యమును ప్రసాదించి వ్యతిరేకులకు పోటీగా పంపి మహత్యము చూపెను. అనేక ఆకాశ బహుమతులు, గొప్ప వింతలు, ఆధ్యాత్మిక విద్యా వార్తలనిచ్చి ఫిరంగీలు ఇంద్రజాలముతో సిద్ధ పరచిన మైనపు విగ్రహమును ముక్కలు ముక్కలు చేయుటకు పంపెను. కనుక ఓ ముస్లింలారా! ఈ విధేయుడు అవతరించుట ఇంద్రజాలా అంధకారములను దూరము చేయుట కొరకు అల్లాహ్ వైపు నుండి ఒక మహత్యము. ఇంద్రజాలమునకు పోటిగా మహత్యము కూడా ప్రపంచము నందు వచ్చు ఆవశ్యకము లేకుండెనా ? మీ దృష్టిలో ఇంద్రజాల యదార్థము వరకందిన మితిమీరిన కుయుక్తులకు పోటిగా అల్లాహ్ ఒక ప్రకాశవంతమైన కాంతి మహత్యమును చూపించు విషయము ఆశ్చర్యకరమా !”

(ఫతహ్ ఇస్లాం-రూహాని ఖజాయిన్ సంపుటి 3 పుట 5,6)

# ప్రకటన

ఈ పుస్తకము ఇస్లాం విజయం ఏడు వందల (700) ప్రతులు ముద్రించబడినవి. వాటిలో మూడు వందల (300) ప్రతులు ఇస్లాం ప్రచారకుల వర్గములు, కొనలేని స్థితిలో నుండి కోరిక గలవారి, క్రైస్తవుల, హిందువుల పండితుల కొరకు అంకిత మొనర్చబడినవి. మిగితా నాలుగు వందలు (400) ధర చెల్లించ గల వారికి ప్రతి సంపుటి ఎనిమిది అణాలకు ఇవ్వబడును. తపాల ఖర్చులు వేరే అగును. ఉచితముగా తీసుకొను వారు అనగా మత ప్రచారకులు గాని, ధర చెల్లించ లేని వారుగా యున్నచో వారు కేవలము అర్ధ అణా తపాల టికెట్ పంపినచో పుస్తకము వారికి తపాలా ద్వారా పంపబడును.

**ప్రకటనకర్త**

విధేయుడు:

మిర్జా గులాం అహ్మద్ అఫీ అన్హు, ఖాదియాన్

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
نَحۡمَدُهٗ وَ نُصَلِّیۡ

**ఇస్లాం విజయం అల్లాహ్ తఆలా విశేషమైన బ్రహ్మ తేజ భవిష్యవాణి అతని అనుసరణ పద్ధతులు అతని సహాయ సహకారాల మార్గముల వైపు**
**ఆహ్వానము.**

رَبِّ انۡفُخۡ رُوۡحَ بَرَکَةٍ فِیۡ کَلَامِیۡ هٰذَا وَاجۡعَلۡ اَفۡئِدَةً مِّنَ النَّاسِ تَهۡوِیۡۤ اِلَیۡهِ

(ఓ పోషకుడా! నా ఈ వాఖ్యములో శుభము కలిగించుము. ప్రజల హృదయాలను దీని వైపు మల్లించుము.)

ఓ ప్రేక్షకులారా! అల్లాహ్ తఆలా మిమ్ములను ఇహ పర లోకములో రక్షించుగాక! ఒక దీర్ఘ కాలము తరువాత ఈ రోజు అల్లాహ్ ఇస్లాం ధర్మ రక్షణ కొరకు నాకప్పగించిన ఆ దైవ కర్మాగారమును గూర్చి ఒక ఆవశ్యకమైన అంశము వైపు శ్రద్ధ వహించమని కోరుచున్నాను. అల్లాహ్ నాకు ప్రసాదించిన ఉపన్యాస అర్హతనుపయోగించి ఈ వ్యాసము నందు ఈ పరంపర మహత్యము, ఈ కర్మాగార సహాయపు అవసరమును మీ ముందు పెట్టదలచితిని. ఎందుకనగా నాకప్పగించిన ప్రచార బాధ్యతను నిర్వర్తించిన వాడనగుదును. ఈ వ్యాసము వలన హృదయాలపై ఎట్టి ప్రభావము పడినను నాకనవసరము. కేవలము నా ఉద్దేశము ఏమనగా నాకప్పగించిన సందేశమును అందించుటయే నా బాధ్యత. లోకులు దానిని ఇష్టపడినను, అసహ్యించుకున్నను, నన్ను గూర్చి మంచిగా ఊహించినను, చెడుగా ఊహించినను నాకు

అవసరము లేదు. وَأُفَوِّضُ أَمْرِيٓ إِلَى ٱللَّهِ وَٱللَّهُ بَصِيرٌۢ بِٱلْعِبَادِ (అల్‌ముమిన్ -40:45) నేను నా సమస్యను అల్లాహ్ తఆలాకు అప్పగించు చున్నాను. దాసుల జీవితమును అల్లాహ్ తఆలా చక్కదిద్దును.

ఇప్పుడు నేను పైన వాగ్దానము చేయబడిన వ్యాసమును క్రింద వ్రాయుచున్నాను.

ఓ సత్యమును కోరు, ఇస్లాం సత్య మిత్రులారా! మీకు తెలియ జేయునదేమనగా మనము జీవించు ఈ కాలము చాలా అంధకారమైనది. విశ్వాస, కార్యాసవరణ పరమైన అంశములలో చాలా సంక్షోభము ఏర్పడినది. నలు వైపుల దౌర్జన్య, దుర్మార్గ దుమారము వ్యాపించి యున్నది. విశ్వాసమను స్థలమును కేవలము నోటితో బహిర్గతమగు పదాలు ఆక్రమించినవి. నీతి కార్యములను కొన్ని ఆచారములు గాని దర్శనము, కపటము మోసముతో కూడిన కార్యాలుగా భావించ బడినవి. నిజమైన పుణ్యమునకు పూర్తిగా వ్యతిరేకమైనవి. అది తెలిసిన వారు, దాని కోరిక గలవారిపై చాలా వరకు చెడు ప్రభావము వేయువారు, అంధకారము వైపు లాగు వారిగా ఋజువగుదురు. వారు విషపూరిత విషయములను ప్రేరేపించి నిద్రించు పిశాచమును నిద్ర లేపుదురు. ఈ విద్యలతో ప్రమేయమున్న వారు ధర్మ సంబంధమైన అంశములు అల్లాహ్ నిర్ణయించిన సూత్రములు, ఉపవాస, ప్రార్థనా మొదలగు ఆరాధనా పద్ధతులను నీచముగా పరిహాసముగా చూచె తప్పుడు నమ్మకాలుగా సృష్టింతురు. వారి హృదయాలలో అల్లాహ్ ఉనికికి కూడ ఎంత మాత్రము గౌరవము గాని ఆధిక్యముగాని లేదు. వీరిలో అధికులు నిజమైన ధర్మము నుండి పూర్తిగా దూరమై ముస్లిం సంతానముగా నుండి ధర్మమునకు బద్ధ శత్రువులుగా నున్నారు. కాలేజీలలో చదువు వారిలో అధికులు తమ విద్యను పూర్తి చేయక ముందే ధర్మమునకు

దూరమై ధర్మమును త్యజింతురు. ప్రస్తుత కాలము నందు దౌర్జన్య ఫలములతో నిండి వున్న **ఒక శాఖ**ను మాత్రము చర్చింతిని. కాని దీనికి తప్ప మరో వందల శాఖలున్నవి అవి దీనికి తక్కువేమిగావు. ప్రపంచము నందు సాధారణముగా న్యాయము, నీతి, నిజాయితి పూర్తిగా మాయమైనట్లు చూచెదము. ప్రపంచ సంపాదన కొరకు కపటము, మోసము హద్దులు దాటినవి. అందరి కంటే ఎక్కువ దుష్టుడే అందరి కంటే యోగ్యుడుగా భావించబడును. వివిధములైన అసత్యమార్గము, ద్రోహము, మోసము, అబద్ధము, అత్యాశతో నిండిన ప్రణాళికలు, నీతి నిజాయితీ లేని గుణములు వ్యాపించు చున్నవి. నిర్దయతో కూడిన కపటములు, పోట్లాటలు అభివృద్ధి చెందినవి. ఆచరణలోనున్న శాసనములు, ఈ విద్యలలో వీరు నిపుణులైన కొద్ది పుణ్యము, సత్కార్యముల సహజ గుణములు, సిగ్గు, బిడియము, దైవభీతి, నీతి నిజాయితీ, స్వాభకమైన గుణములు వీరిలో తగ్గుచున్నవి.

క్రైస్తవ బోధన కూడ సత్యము, ధార్మికతను రూపుమాపుటకు అనేక సురంగములను సిద్ధము చేయుచున్నది. క్రైస్తవులు ఇస్లాంను నాశనము చేయుటకు అబద్ధము, కల్పితమైన మొత్తము సున్నితమైన విషయములను చాలా కష్టపడి పుట్టించి ప్రతి అవకాశమును సద్వినియోగించు చున్నారు. తప్పుతోవ పట్టించు క్రొత్త క్రొత్త చిట్కాలు, దుర్మార్గములో పడవేయు కొంగ్రొత్త రూపములు సృష్టించుచున్నారు. సర్వ పావనుల గర్వము, సర్వ సమీపస్తుల పెద్ద సర్వ పూజ్యులైన ప్రవక్తల నాయకులైన పరిపూర్ణ మానవునిని అవమానమునకు గురి చేయుచున్నారు. అంతేగాక నాటకాల ద్వారా చాలా దౌర్జన్యముతో ఇస్లాం, పవిత్ర ఇస్లాం మార్గదర్శకునిని చెడ్డ రీతులలో చిత్రాలు చూయించబడును. ఇస్లాం పవిత్ర సందేశహరు

ని గౌరవమును మట్టి కరిపించుటకు నిందలపాలు చేయుటకు థియేటర్ల ద్వారా ప్రచారము చేయబడెను.

ఇప్పుడు ఓ ముస్లింలారా వినండి! శ్రద్ధగా వినండి! ఇస్లాం పవిత్ర భావాలను అడ్డుకొనుటకు క్రైస్తవ జాతి వినియోగించిన మెలికలు తిరిగిన అపనిందలు, కపటముతో నిండిన మోసములను వ్యాపింప జేయుటకు ప్రాణాలర్పించి, ధనమును నీటి వలె ప్రవహింపజేసి ప్రయత్నించబడెను. వారుపయోగించిన సిగ్గు మాలిన మార్గాలను ఇచ్చట ప్రస్తావించక పోవడమే మంచిది. ఇవన్నియు క్రైస్తవ జాతులు, తస్లీస్ (అనగా తండ్రి, కుమారడు, పవిత్రాత్మ) రక్షకుల వైపు నుండి చేయబడిన మంత్ర తంత్ర కార్యములకు ఎదురుగా అల్లాహ్ తన మహిమల శక్తి గల హస్తమును చూయించి ఈ మహిమ వలన ఆ మంత్ర తంత్రమును తునాతునకలు చేయునంత వరకు ఈ అమాయక హృదయములకు విముక్తి కలుగుట అసాధ్యము. కనుక ఈ మంత్ర తంత్రమును రూపుమాపుటకు ఈ కాలపు సత్యమైన ముస్లింలకు తమ ఈ దాసునికి తమ దైవబోధ, వచనములు, తన గొప్ప శుభములతో గౌరవించి తన సున్నితమైన విద్యలతో సంపూర్ణ భాగ్యమును ప్రసాదించి వ్యతిరేకులకు పోటీగా పంపి మహత్యము చూపెను. అనేక ఆకాశ బహుమతులు, గొప్ప వింతలు, ఆధ్యాత్మిక విద్యా వార్తలనిచ్చి ఫిరంగీలు ఇంద్రజాలముతో సిద్ధ పరచిన మైనపు విగ్రహమును ముక్కలు ముక్కలు చేయుటకు పంపెను. కనుక ఓ ముస్లింలారా! ఈ విధేయుడు ప్రకటమగుట ఇంద్రజాలా అంధకారములను దూరము చేయుట కొరకు అల్లాహ్ వైపు నుండి ఒక మహత్యము. ఇంద్రజాలమునకు పోటిగా మహత్యము కూడా ప్రపంచము నందు వచ్చు ఆవశ్యకము లేకుండెనా? మీ దృష్టిలో

ఇంద్రజాల యదార్ధము వరకందిన మితిమీరిన కుయుక్తులకు పోటీగా అల్లాహ్ ఒక ప్రకాశవంతమైన కాంతి మహత్యమును చూపించు విషయము ఆశ్చర్యకరమా!

ఓ బుద్ధిమంతులారా! అల్లాహ్ అవసర సమయమున ఈ అంధకార దినములలో ఒక ఆకాశ కాంతిని అవతరింప చేసి నందులకు మీరు ఆశ్చర్య పడకుము. ఒక దాసున్ని సార్వజనిక లాభము కొరకు ప్రత్యేకించి ఇస్లాం సందేశమును ప్రకటించుటకు, హజ్రత్ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాంతిని వ్యాపింపజేయుటకు, ముస్లింల సహాయార్థము, వారి అంతర్గతమును శుభ్రపరచు ఉద్దేశముతో ప్రపంచమునకు పంపెను. ఇస్లాం రక్షకుడై న అల్లాహ్ నేను శాశ్వతముగా ఖుర్ఆన్ బోధను కాపాడెదునని, దానిని కాంతి హీనముగా, ప్రకాశము లేనిదిగా మారనియ్యనని వాగ్దానము చేసిన ఆ అల్లాహ్ ఈ అంధకారమును చూచి, ఈ అంతర్గత, బాహ్య ఉపద్రవములు, పీడనములను చూచి కూడ మౌనము వహించి తమ పవిత్ర సందేశములో చేసిన వాగ్దానమును మైమరచి యుండినచో ఆశ్చర్యపడవలసి యుండెను. ఈ పవిత్ర ప్రవక్త స్పష్టమైన ఈ భవిష్యవాణి "ప్రతి శతాబ్దపు అంతములో ఈ ధర్మమును పునరుద్ధరించుటకు అల్లాహ్ ఒక దాసునిని పుట్టించును" (అబూదావూద్ కితాబుల్ మలాహిమ్ బాబ్ మా యజ్కురు ఫీ ఖర్నిల్ మిఅతి) పూర్తి కానిచో ఆశ్చర్య పడవలసి యుండెనని మరోసారి ప్రకటింతును. ★ కనుక ఆశ్చర్యపడే బదులు వేల కృతజ్ఞతలు

★ కేవలము ఆచారముగా బాహ్యరూపములో పవిత్ర ఖుర్ఆన్ అనువాదములు వ్యాపింపజేయుట, లేదా కేవలము గ్రంథముల, ప్రవక్త ప్రవచనములను ఉర్దూ, పారశీక భాషలలో అనువదించి ఆచారముగా చేయుట, దుర్నీతిలో నిండిన పద్ధతులు ప్రస్తుత పెద్దలు (మషాఇఖ్) →

తెలుపుచు విశ్వాసము, నమ్మకమును పెంచవలసిన సమయమిది. ఎందుకనగా అల్లాహ్ తమ దయానుగ్రహముతో తమ వాగ్దానము

---

తరుచుగా అవలంభించునవి నేర్పులు ఇవన్నియు సంపూర్ణముగా నిజమైన ధర్మ పునరుద్ధ కార్యములనబడవు. ఇవి భూతముల దారులను తెరుచునవి అపమార్గములు. పవిత్ర ఖుర్ఆన్, ప్రవక్త ప్రవచనములను (అహాదీస్) ప్రపంచము నందు వ్యాపింప జేయుట నిస్సందేహముగా ఉత్తమ పద్ధతులే, గాని ఆచారముగా ఆడంబరము ఆలోచనతో ఈ కార్యమొనరించుట, తన స్వార్థము ప్రవచనము, ఖుర్ఆన్‌లో చేర్చుట ఇట్టి సారములేని సేవలు ప్రతి ఒక్కడు చేయగలడు, సదా జరుగుచున్నది. వీటికి సంస్కరణతో ఎట్టి సంబంధము లేదు. ఇవన్ని విషయములు అల్లాహ్ దృష్టిలో కేవలము దివంగతులైన తండ్రి తాతల మూలముగా గౌరవము పొందుట మాత్రమే. అల్లాహ్ ఇట్లు ప్రకటించెను?

(అస్సఫ్-61:3,4) لِمَ تَقُولُونَ مَا لَا تَفْعَلُونَ ۔ كَبُرَ مَقْتًا عِندَ اللهِ أَن تَقُولُوا مَا لَا تَفْعَلُونَ

మరిట్లనెను يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا عَلَيْكُمْ أَنفُسَكُمْ لَا يَضُرُّكُم مَن ضَلَّ إِذَا اهْتَدَيْتُمْ (మాయిదహ్-5:106) అంధుడు అంధునికేమి దారి చూపును, రోగ గ్రస్తుడు ఇతరుల శరీరాలను ఎట్లు శుభ్రపరచును. ధర్మపునరద్ధరణ అనేది పవిత్ర స్థితి మొదలు ప్రేమగల ఉత్సాహముతో అల్లాహ్ వచనములు పొందు హృదయములో అవతరించును. తరువాత ఇతరులలో తొందరగా గాని ఆలస్యముగా గాని వ్యాపించును. అల్లాహ్ వైపు నుండి సంస్కరణ శక్తిని పొందిన వారు కేవలము పూర్వీకుల గౌరవమునార్జించుటయేగాక నిజమైన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధులు, వారి ఉత్తరాధికారులుగా నుందురు. అల్లాహ్ సందేశహరులకు, ప్రవక్తలకు నొసంగు సర్వ అనుగ్రహములు వారిని వారసులుగా చేయును. అల్లాహ్ దివ్యబోధ బ్రహ్మతేజము వారి హృదయములలో నుండును. ప్రతి క్లిష్ట సమయమున పవిత్రాత్మచే నేర్పబడుదురు. వారి మాటలలో చేతలలో ప్రపంచ కాంక్ష యుండదు. ఎందుకనగా వారు పూర్తిగా పరిశుభ్రులుగా చేయబడి పరిపూర్ణులై యుందురు. **సమాప్తం**

పూర్తి చేసెను. తమ ప్రవక్త భవిష్యవాణి పూర్తగుట లో ఒక నిమిషపు వ్యత్యాసము కూడ రానివ్వలేదు. కేవలము భవిష్యవాణిని పూర్తి చేసి చూపించుటయే గాక భవిష్యత్తులో వేల భవిష్యవాణుల, మహాత్యముల ద్వారములు తెరచి వేసెను. మీరు విశ్వాసులే అయినచో కృతజ్ఞతలు తెలుపుము. కృతజ్ఞతా సాష్టంగము లొనరించుము. ఎందుకనగా ఆ కాలము కొరకు నిరీక్షించు మీ పెద్దలు, తండ్రి తాతలు దివంగతులైరి. అసంఖ్యాక ఆత్మలు దాని కోరికలోనే పయనమైనవి. ఆ సమయమును మీరు పొందిరి. మరిప్పుడు దానిని ఆదరించుట, ఆదరించుటక పోవుట దాని నుండి లాభము పొందుట, పొందక పోవుట మీ చేతులలో నున్నది. దీనిని నేను మరీ మరీ ప్రకటింతును. దీనిని వెలువరించుటకు నేను వెనుకాడను. అదేమనగా సమయముపై మానవుల సంస్కరణ కొరకు ధర్మమును హృదయాలలో పునరుద్ధరించుటకు పంపబడిన వాడను నేనే.

అల్లాహ్ దాసుడు కలీముల్లాహ్ తరువాత పంపబడిన వ్యక్తి వలె నేను పంపబడితిని. అతని ఆత్మ హీరోడీస్ ప్రభుత్వ కాలము నందు చాలా కష్టములకు గురై ఆకాశము వైపు లేపబడెను. వాస్తవమునకు అందరి కంటె మొదటివాడు సందేశహరుల నాయకుడు ఇతర క్రూరులను సంహరించుటకు వచ్చెను, అతనిని గూర్చి ఇట్లనబడెను.

اِنَّآ اَرۡسَلۡنَآ اِلَيۡكُمۡ رَسُوۡلًا ۙ شَاهِدًا عَلَيۡكُمۡ كَمَاۤ اَرۡسَلۡنَاۤ اِلٰى فِرۡعَوۡنَ رَسُوۡلًا

(ముజమ్మిల్–73:16) కనుక తన కార్యములలో మొదటి కలీం పోలికలు గలవాడై అతని కంటె గొప్ప అంతస్తు కలిగియుండెను. అతనితో కూడ ఒక మసీహ్ పోలికలు గలవాని వాగ్దానమివ్వబడెను. మసీహ్ పోలికలు గలవాడు సామర్థ్యము, స్వభావము, గుణము

మరియమ్మ కుమారుడు మసీహ్‌వి పొంది ఆ కాలము వలె, మొదటి కలీం కాలము నుండి మరియమ్మ కుమారుడు మసీహ్ కాలము వరకున్న వ్యవధి సమీపములోనే అనగా పదునాలుగవ శతాబ్దములో ఆకాశము నుండి దిగెను. అదికూడ ఆధ్యాత్మికముగా నుండెను. పరిపూర్ణులు పైకి పోయిన తరువాత అల్లాహ్ మానవుల సంస్కరణ కొరకు దిగునట్లుండెను. మొత్తము విషయములలో ఆ కాలమును పోలియున్న కాలమునందు అనగా మరియమ్మ కుమారుడైన మసీహ్ దిగు కాలములోనే దిగెను. ఎందుకనగా గ్రహించు వారికి చిహ్నముగా నుండుటకు దిగెను. ❖ కనుక అల్లాహ్‌తో పోట్లాడు వానిగా కాకుండా ప్రతివాడు అతనిని తొందరపాటుగా నిరాకరించ

❖ మనమున్న కాలమెటువంటిదనగా బాహ్య పూజకము, ఆత్మ, వాస్తవికతతో దూరము, నీతి నిజాయితి, న్యాసముతో భ్రష్టత, సత్యము, పవిత్రతలో వియోగము, ఆశ, పిసినారితనము, ప్రపంచ ప్రీతితో నిండిన ఈ కాలములో సాధారణముగా మరియమ్మ కుమారుడు హజ్రత్ మసీహ్ అవతరించునపుడు యూదులలో వ్యాపించినట్లు వ్యాపించియున్నది. యూదులు ఆ కాలమందు పూర్తిగా నిజమైన పుణ్యము నుండి దూరమై కేవలము ఆచారా వ్యవహారములను పుణ్యమని భావించువారు. ఇదియును గాక నీతి నిజాయితి, న్యాసము అంతర్గత పరిశుభ్రత, న్యాయము వారిలో నుండి పూర్తిగా మాయమై యుండెను. నిజమైన సానుభూతి ప్రేమాను రాగాలు నామరూపాలు లేకుండా పోయియుండెను. వివిధములైన ప్రాణుల పూజనము వాస్తవ పూజకుని స్థానమాక్రమించి యుండెను. ఇటులనే ఈ కాలము నందు ఈ మొత్తము ఆపదలు బహిర్గతమైనవి. శాస్త్రీయమైన అనగా నిషిద్ధము కాని వస్తువులను కృతజ్ఞత తెలుపుచు విధేయతగా ఉపయోగించబడవు. అశాస్త్రీయమైన కార్యములొనర్చుటలో ఎట్టి అసహ్యము, అయిష్టత యుండదు. అల్లాహ్ గొప్ప ఆదేశములను అసత్య వాదముతో మరుపింతురు. మన పలువురు పండితులు కూడ అప్పటి ధర్మ శాస్త్రజ్ఞులు, →

రాదు. లేనిచో అల్లాహ్‌తో జగడమాడు వానిగా అగును. చీకటి తలంపులు, తమ పురాతన భావాలపై స్థిరపడిన ప్రపంచ వాసులు దీనిని అంగీకరించరు. వారి తప్పిదమును వారికి తెలియ జేయు

జ్ఞానుల కంటె తక్కువ లేరు. దోమలను వడ బోసి ఒంటెలను మ్రింగుదురు. ఆకాశ ప్రభుత్వమును లోకుల కొరకు మూయుదురు. వారు స్వయమగా అందులో ప్రవేశించరు, చేరువారిని ప్రవేశించనివ్వరు. పొడుగాటి నమాజులు సలుపుదురు కాని హృదయము నందు ఆ వాస్తవ ఆరాధ్య దైవపు ప్రేమ గాని గొప్పదనము గాని బొత్తిగా లేకుండెను. మెంబర్లపై కూర్చొని దుఃఖము వలక బోయుచు ఉపన్యసింతురు. కాని వారి అంతర్గత కార్యములు వేరే యున్నవి. వారి హృదయాలు అవిధేయమైన, కలహకారకమైన సంకల్పములున్నను వారి కనులు విచిత్రమైనవి అవి ఏడ్చుటకు ప్రావీణ్యత కలిగి యున్నవి. పరిచయము లేనప్పటికి హృదయాల స్నేహమును వారి నాలుకలు కొనియాడును. ఈ విధముగనే యూదుల స్వభావములు నలువైపులు వ్యాపించియున్నట్లు కానవచ్చును. నిష్టా పరత్యము, దైవభీతిలో చాలా తేడా వచ్చినది. విశ్వాస బలహీనత అల్లాహ్ సంబంధమును చల్లబరచినది. ప్రపంచ ప్రేమలో జనులు మునిగి పోవుచున్నారు. ఇట్లగుట తప్పనిసరై యుండెను. ఎందుకనగా హజ్రత్ సయ్యిద్నా వమౌలానా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణిగా ఇట్లు నుడివి యుండిరి. “ఈ సమాజములో ఒక కాలము నందు యూదులతో గొప్ప పోలికలు ఇది పుట్టించుకొనును. యూదులు చేసిన సర్వ కార్యములను చేసి చూపును. అంతేగాక యూదులు ఎలుకల బిలములు చేరినచో ఇది కూడ చేరును. అప్పుడు పారసీకులలో నుండి ఒక విశ్వాస బోధనిచ్చువాడు పుట్టును. విశ్వాసము ధర్మము కృతికా నక్షత్రములో వ్రేలాడినను అతడు దానిని ఆ చోట నుండి కూడ పొందును.” ఈ భవిష్యవాణి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసినది. దీని వాస్తవికతను అల్లాహ్ దివ్యబోధతో ఇట్లు స్పష్టీకరించెను. హజ్రత్ మరియమ్మ కుమారుడు కూడ యదార్థముగా ఒక విశ్వాస బోధనొసంగు →

కాలము చాలా సమీపములో వచ్చును. "ప్రపంచమునకు అల్లాహ్ భయమును పుట్టించు వాడొకడు వచ్చెను కాని ప్రపంచము అతనిని అంగీకరించలేదు. కాని అల్లాహ్ అతనిని అంగీకరించును. చాలా

---

వాడై యుండెను. అతడు హజ్రత్ మూసా అలైహిస్సలాం తరువాత పదునాలుగు శతాబ్దాల తరువాత జన్మించెను. ఆ కాలము నందు యూదుల విశ్వాస స్థితి చాలా బలహీనమై యుండెను. బలహీనత వలన వారు ఆ మొత్తము దోషములలో చిక్కుకొని పోయి యుండిరి. వాస్తవముగా అవన్నియు అధర్మ శాఖలు. కనుక ఈ సమాజములో కూడ తమ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ కాలము పదునాలుగు శతాబ్దములు గడిచినపుడు వీరిలో కూడ యూదులలో జన్మించిన విపత్తులన్నియు జన్మించెను. ఎందుకనగా వారి సంబంధములో చేయబడిన భవిష్యవాణి పూర్తి అగుటకు ఇట్లయ్యెను. కనుక అల్లాహ్ వీరి కొరకు కూడ ఒక ధర్మబోధకునిని మసీహ్ పోలికలు గలవానిని తన సంపూర్ణ శక్తితో పంపెను. రాబోవు మసీహ్ ఇతడే. కోరినచో స్వీకరించుడు. చెవులున్నవాడు వినవలెను. ఇది అల్లాహ్ కార్యము. లోకుల దృష్టిలో ఇది ఆశ్చర్యకరమైనది. ఎవడేని ఈ విషయమును అబద్ధీకరించినచో పూర్వపు సత్యవంతులు, విశ్వాసులను కూడ అబద్ధీకరించబడినది. యోహాన్ అనగా యహ్యా జకరియ్యా కుమారుడిని యూదులు ముమ్మాటికి స్వీకరించ లేదు. వాస్తవముగా మసీహ్ ఇతనిని గూర్చి ఆకాశమునకు గొనిపోయియుండిన, మరల ఆకాశము నుండి దిగునది పవిత్ర ధర్మ గ్రంథములలో వాగ్దానము చేయబడిన వాడతడేనని సాక్ష్యమిచ్చి యుండెను. అల్లాహ్ సదా రూపకాలం కారములను ఉపయోగించును. స్వభావము, నైజము, సామర్థ్యము ప్రకారము ఒకరి నామమును మరొకరికి పెట్టును. అబ్రాహం హృదయము ను పోలియున్నవాడు అల్లాహ్ వద్ద అబ్రాహంగా పరిగణించబడును. అలాగే ఉమర్ ఫారూఖ్ హృదయమును పోలియున్నవాడు అల్లాహ్ దృష్టిలో ఉమర్ ఫారూఖ్‌గా పరగణించబడును. ఈ వర్గములో కూడ హదీస్ పరిజ్ఞానము గలవారుండినచో అల్లాహ్ వారితో సంభాషించినచో వారు →

బలవంతమైన దాడుల వలన అతని సత్యమును బహిర్గతము చేయును." ఇవి మానవుల పలుకులుగావు అల్లాహ్ దివ్య బోధ, వైభవోపేతమైన దేవుని పలుకులు. ఆ దాడుల రోజులు సమీపములో

---

ఉమర్‌గా పరిగణించబడునను హదీస్‌ను మీరు చదువరా? మరి ఈ హదీసు తాత్పర్యము హదీస్ పరిజ్ఞానము హజ్రత్ ఉమర్‌తో అంతమయ్యె నని అగునా ? ఎన్నటికి కాదు. ఈ హదీస్ తాత్పర్యమేమనగా ఒకని ఆధ్యాత్మిక స్థితి ఉమర్ ఆధ్యాత్మిక స్థితికి అనుకూలముగా అయినచో అతడే అవసరమున్నప్పుడు హదీస్ పరిజ్ఞానము గలవాడగును. కనుక ఈ విధేయునికి కూడ ఒకసారి దీనిని గూర్చి ఇట్లు ఆకాశవాణి అంది యుండెను. فِيكَ مَادَّةٌ فَارُوقِيَّةٌ కనుక ఈ విధేయునికి ఇతర మహాత్ముల స్వభావమును పోలియున్న వివరములు బరాహీనె అహ్మదీయ్యలో పొంద పరచబడినవి. అనగా హజ్రత్ మసీహ్ స్వభావములో ఒక ప్రత్యేక పోలిక గలదు. ఈ స్వభావిక పోలిక వలన సిలువ విశ్వాసమును తునాతునకలు చేయుటకు ఈ విధేయునిని పంపబడెను. కనుక నేను సిలువను త్రెంచుటకు, పందులను సంహరించుటకు పంపబడితిని. నేను నా కుడి ఎడమ నున్న పవిత్ర దేవదూతలతో ఆకాశము నుండి దిగితిని. నాతో నున్న నా అల్లాహ్ వారిని కార్యమును పూర్తి చేయుటకు ఒక సంసిద్ధమైన హృదయములో చేర్చును. చేర్చుచున్నాడు. నేను మౌనము వహించినను, నా లేఖని వ్రాయకున్నను నాతో దిగిన దేవదూతలు తమ కార్యమును ఆపలేరు. వారి చేతులలో పెద్ద పెద్ద గదలున్నవి. అవి సిలువను త్రెంచుటకు, పూజించు విగ్రహములను అంతమొందించుటకు వారికివ్వ బడినవి. దేవదూతల దిగుటకర్థమేమని ఒక తెలియని వాడనుకోవచ్చును. ఏదేని ప్రవక్త గాని, సందేశహరుడు గాని, హదీస్ పరిజ్ఞానము గల వాడు గాని ప్రపంచ సంస్కరణ కొరకు ఆకాశము నుండి దిగునప్పుడు తప్పక అతని వెంట, అతనితో దేవ దూతలు సంసిద్ధ హృదయాలకు మార్గదర్శనం చూపుటకు పుణ్యముల వైపు ఆకర్షింపజేయుటకు దిగుచూనే వుందురు. నాస్తికము, దుర్మార్గ అంధకారము దూరమై విశ్వాసము, న్యాయప్ర

నున్నవని నా నమ్మకము. కాని ఈ దాడులు ఖడ్గము, గొడ్డలితో గావు, ఖడ్గములు తుపాకుల అవసరము రాదు. ఆధ్యాత్మిక ఆయుధాలతో అల్లాహ్ సహాయము అవతరించును. యూదులతో

ఉదయముద్భవించు దిగుచూనే యుందురు. అల్లాహ్ నుడివినట్లు

تَنَزَّلُ الْمَلٰٓئِكَةُ وَالرُّوْحُ فِيْهَا بِاِذْنِ رَبِّهِمْ ۚ مِنْ كُلِّ اَمْرٍ
سَلٰمٌ ۛ هِيَ حَتّٰى مَطْلَعِ الْفَجْرِ

(అల్ ఖద్ర్-97:5,6) (అనగా తమ ప్రభువు ఆదేశముతో (వివిధములైన) దేవదూతలు (సంపూర్ణ) ఆత్మలు దీని (రాత్రి) యందు మొత్తము (ధార్మిక, ప్రాపంచిక) విషయములు తీసికొని అవతరింతురు. (దేవదూతలు అవతరించిన తరువాత) ఉదయము ఉదయించునంత వరకు శాంతి (పరిస్థితియే) వుండును.) కనుక ఒక గొప్పవాడు సందేశహరుని ఉత్తరాధి కారిగా అల్లాహ్ బోధను పొంది భూమిపై అతరించినప్పుడే దేవ దూతలు, పవిత్రాత్మ ఆకాశము నుండి దిగుదురు.

పవిత్రాత్మ ప్రత్యేకముగా దేవదూతలు వెంటనున్న ఉత్తరాధికారికే లభించును. వారు సర్వ ప్రపంచ సంసిద్ధమైన హృదయాలపై అవతరింప బడుదురు. అప్పుడు ప్రపంచము నందు యోగ్యత గల వారెక్కడనున్నను వారిపై ఆ కాంతి ఛాయలు పడును. సర్వ జగత్తులో ఒక ప్రకాశము వ్యాపించును. దేవదూతల పవిత్ర ప్రభావము వలన హృదయాలలో పవిత్ర ఆలోచన పుట్టు చుండును. అద్వితీయేశ్వరవాదముతో ప్రేమ ఏర్పడును. సన్మార్గ హృదయాలలో యదార్థత, సత్యవాద ఆత్మ ఊదబడును. బలహీనులకు శక్తి నొసంగబడును. ఈ సంస్కర్త అభిప్రాయము, ఉద్దేశము కు సహాయపడు గాలులు నలు వైపులు వీచుచుండును. ఒక రహస్య హస్తపు ప్రేరణ వలన లోకులు స్వయముగా సన్మార్గము వైపు ఆకర్షింపబడి జాతులలో ఒక కదలిక ప్రారంభమగును అప్పుడు అజ్ఞానులు ప్రపంచ ఆలోచనలు స్వయముగా సన్మార్గము, యదార్థము వైపు తిరిగినవని ఊహింతురు. కాని వాస్తవముగా అల్లాహ్ పంపినవారితో ఆకాశము నుండి →

కఠినముగా యుద్ధమగును. వారెవరు ? ఐక్యమత్యముతో యూదుల అడుగుజాడలను అనుసరించువారు. వారందరిని ఆకాశపు అల్లాహ్ ఖడ్గము రెండు తునకలుగా చేసి వేయును. యూదుల గుణములను

---

దిగిన దేవదూతల కార్యమిది. సత్యమును స్వీకరించుటకు, గ్రహించుటకు అసాధారణ శక్తులను నొసంగుదురు. నిద్రలోనున్న వారిని నిద్ర నుండి లేపుదురు. ఉన్మాదములో నున్నవారిని మేల్కొపుదురు. చెవిటివారి చెవులను తెరిచి వేయుదురు. మరణించిన వారిలో జీవాత్మను నింపుదురు. సమాధులలో న్నునవారిని వెలికి తీతురు. అప్పుడు లోకులు హఠాత్తుగా కనులు తెరుతురు. ముందు గుప్తముగా నున్న విషయములు వారి హృదయాలలో స్పష్టమగుచూ పోవును. యదార్థమేమనగా ఈ దేవదూతలు ఆ అల్లాహ్ పంపిన ఉత్తరాధికారితో వేరుగా నుండక అతని ముఖపు కాంతియై, అతని ధైర్యపు ఛాయలై తన ఆకర్షణ శక్తితో ప్రతి సన్మార్గుణ్ణి తన వైపు ఆకర్షించెదురు. వారు శారీరక పరంగా దగ్గరున్నను, దూరమున్నను, పరిచయస్తులైనను, పరిచయము లేని వారైనను తమ వైపు ఆకర్షింపజేయుదురు. మొత్తముపై ఆ కాలము నందు సన్మార్గము, యదార్థమును స్వీకరించుటకు ఉత్సాహము పుట్టును. అవి ఆసియా వారిలో గాని, యూరప్ వారిలో గాని పుట్టు ఉత్సాహమును యదార్థముగా అల్లాహ్ చే పంపబడిన ఉత్తరాధికారితో దిగిన దేవదూతలతో సంభవించును. ఇది అల్లాహ్ శాసనము. చాలా స్పష్టముగా తెలివికందునది. దీనిలో ఎన్నడు మార్పు రాదు. దీనిపై మీరు ఆలోచించనిచో మీ దురదృష్టము. ఎందుకనగా ఈ విధేయుడు యదార్థముగా సత్యముతో అల్లాహ్ వైపు నుండి వచ్చినవాడు. కనుక మీరు సత్యమైన సంకేతములు ప్రతి చోట పొందెదరు. దేవదూతల సైన్యములు ఆకాశము నుండి ఆసియా, యూరప్, అమెరికా వారి హృదయాలపై అవతరించునది. అతి సమీపము లోనే చూచెదరు. అల్లాహ్ ఉత్తరాధికారి అవతారముతో హృదయాలను సత్యము వైపు త్రిప్పుటకు దేవదూతల అవతరణ తప్పనిసరి అని మీరు పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా తెలిసికొని యున్నారు. కనుక మీరీ సంకేతము కొరకు నిరీక్షించి →

రూపుమాపును, సత్యమును దాచు, అబద్ధీకరించు, ప్రపంచమును మోహించు, ధర్మజ్ఞానము లేని ప్రతి ఒక్కడు గట్టి ప్రమాణపు ఖడ్గముతో సంహరించబడును. సత్యము జయించును. పూర్వమున్న

---

చుండుము. దేవదూతల అవతరణ లేనిచో, దిగినట్లు వారి స్పష్టమైన ప్రభావములు ప్రపంచమందు మీరు చూడనిచో, హృదయాల స్పందన సత్యము వైపు సాధారణము కంటే అధికముగా పొందనిచో ఆకాశము నుండి ఎవరు అవతరించలేదని మీరు భావించుము. కాని ఈ విషయాలన్నియు ప్రత్యక్షమైనచో అల్లాహ్ దృష్టిలో మీరు తిరుగబడు జాతిగా పరిగణించబడక మీరు నిరాకరించకుము.

**రెండవ సంకేతము:** ఏమనగా ఇతరులు పొందని, మహాత్ములకు లభించు కాంతులతో అల్లాహ్ ఈ విధేయునికి ప్రత్యేకముగా ప్రసాదించెను. మీకు సందేహమున్నచో రండు ఎదురింతుము. నిశ్చయముగా మీరెన్నటికి ఎదురించలేరని భావించుము. మీ వద్ద నాలుకలున్నవి కాని హృదయము లేదు. శరీరమున్నది గాని ప్రాణము లేదు. కంటి పాప గలదు కాని దానిలో కాంతి లేదు. మీరు చూచుటకు అల్లాహ్ మీకు కాంతి నొసంగుగాక!

**మూడవ సంకేతము:** ఏమనగా మీరు అతనిని విశ్వసించితిమని దావా చేయు ఆ మహాత్ముడైన సందేశహరుడు, ఆ పవిత్ర సందేశహరుడు ఈ విధేయుడిని గూర్చి వ్రాసినది మీ హదీసు గ్రంథములలో గల దానిని మీరు ఈ రోజు వరకు ఎన్నడు ఆలకించలేదు. కనుక మీరు వాస్తవమునకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను దృవపరచక అబద్ధీకరించుటకు ప్రయత్నించు గుప్త శత్రువులు. మీలో నుండి అధికులు అవిశ్వాస తీర్పును వ్రాయుదురు. సాధ్యమైనచో హతమార్తురు. కాని ఈ ప్రభుత్వము అధిక కోపము, గ్రహించుటలో చాలా అనర్హత గల, నీతి నిజాయితిలో వెనుకబడిన ప్రభుత్వము కాదు. యూదుల ప్రవర్తనమును అవలంభించునది కూడ కాదు. ఈ ప్రభుత్వము విశ్వాస సామర్థ్యములను, శుభములు కలిగినది కాకున్నా హజ్రత్ మరియమ్మ కుమారుడైన యేసును గూర్చి తీర్పు చేసిన హిరోడీస్ ప్రభుత్వము కంటే చాలా ఉత్తమము,
→

తళతళలాడు ప్రకాశవంతమైన రోజు మరల ఇస్లాం కొరకు వచ్చును. పూర్వము తళతళలాడు సూర్యుడు మరల తమ ప్రకాశమును వెదజల్లును. కాని ఇప్పుడే ఇట్లు జరుగదు. కష్టము, ప్రబల

---

వర్తమాన ఇస్లామీ రాష్ట్రముల కంటే శాంతి, సాధారణ మేలును వ్యాపింప జేయుట, స్వాతంత్ర్యయము నొసంగుట, ప్రజల భద్రత, శిక్షణ, న్యాయము చేయుట నేరస్తులను అనుచుటలో ఎంతో గొప్పది. అల్లాహ్ అగాథమైన వివేకము మసీహ్‌ను యూదుల ప్రభుత్వ కాలము నందు వారి ప్రభుత్వము లో పంపనట్లు ఈ విధేయుని విషయములో కూడ ఇదే పద్ధతిని గ్రహించు వారి కొరకు సంకేతముగా చేయబడెను. వర్తమాన కాలపు నాస్తికులు, నిరాకరించు వారు నాతో పరిహాసముగా ప్రవర్తించినచో చింతించవలసిన పని లేదు. ఎందుకనగా వీరి కంటే ముందు గడిచిన వారు దీనికంటే అధమముగా తమ కాలపు సందేశహరులతో వ్యవహరించిరి. మసీహ్‌తో కూడ అనేక పర్యాయములు పరిహాసముగా వ్యవహరించబడెను. ఒకసారి ఒక తల్లి కడుపులో పుట్టిన సోదరులే ఇతనిని పిచ్చివానిగా నిర్ణయించి జేలు పాలు చేయుటకు కోరి యుండిరి. పరాయి వారైతే అనేక సార్లు అతనిని హతమార్చుటకు సంకల్పించి అతనిపై రాళ్లు రువ్విరి. చాలా అవమానించి అతని ముఖముపై ఉమ్మి వేసిరి. అంతేగాక ఒక సారి అతనిని సిలువకెక్కించి హతమార్చితిమని భావించిరి. కాని ఎముకలు విరగగొట్ట నందున అతడు ఒక సజ్జనుని సహాయముతో రక్షింపబడెను. మిగిలిన జీవిత కాలము గడిపి ఆకాశమునకు చేరెను. మరియమ్మ కుమారుణ్ణి విశ్వసించినవారు, దివారాత్రుల మిత్రులు, సహవాసములో నున్నవారు కూడ పాతబడిరి. ఒకడు ముప్పది రూపాయలు లంచము తీసుకొని అతనిని పట్టించెను. మరొకడు అతని ముందు అతని వైపు సైగ చేసి అతనిని దూషించెను. మిగిలిన భక్తులు పలాయనమైరి. మసీహ్‌ను గూర్చి తమ హృదయాలలో అనేక సందేహాలకు తావిచ్చిరి. కాని అతడు సత్యవంతుడైనందున అల్లాహ్ అతనిని మరణించిన తర్వాత బ్రతికించెను. మసీహ్ రెండవ జీవితము క్రైస్తవులలో నాటుకున్నది. వాస్తవమునకు →

ప్రయత్నము వలన మన ప్రాణములు రక్తసిక్తములై మన సర్వ సుఖములను మనము అతని అవతరణ కొరకు వీడమో, ఇస్లాం గౌరవము కొరకు సర్వ అవమానములు భరించనంత వరకు ఆకాశము అతనిని ఆపును. ఇస్లాం జీవితము మనతో ఒక పరిహారమడుగును. అదేమిటి ? అదే మార్గమున మన మరణము. ఈ మరణము పైననే ఇస్లాం జీవితము, ముస్లింల జీవితము, సజీవ అల్లాహ్ బ్రహ్మతేజము ఆధారపడియున్నది. దీని మరో నామమే ఇస్లాం. ఈ ఇస్లాంనే బ్రతికించుటకు అల్లాహ్ కోరును. ఈ మహత్కార్య పూర్తి కొరకు అతడు తన వైపు నుండి ప్రతి పార్శ్యము ప్రభావము చూపు వైభవోపేతమైన కర్మాగారమును స్థాపించును. కనుక ఆ తత్వజ్ఞాని, శక్తిమంతుడు ఈ విధేయుడిని సృష్టి సంస్కరణ కొరకు పంపి ఇటులనే చేసెను. ప్రపంచమునకు సత్యము, సత్యవారము వైపు ఆకర్శింపజేయుటకు సత్యమును బలపరచుటకు ఇస్లాం ప్రచురణ నిర్వహణను ఈ విధేయునికి అప్పగించెను. మానవ శక్తికందని కేవలము అల్లాహ్ శక్తితో తెలియు విద్యలు రచన పద్ధతులను నేర్పెను. మానవ ప్రయత్నముతో గాక పవిత్రాత్మ విద్యతో కష్టములను తీర్చెను.

---

అతని ధర్మ జీవితమును సూచించును. అనగా అతడు మరణించిన తర్వాత మరల బ్రతికించబడెను. కనుక అల్లాహ్ నన్ను కూడ మరణము తర్వాత నీకు నేను మరల జీవనమును ప్రసాదింతునని శుభవార్త పంపెను. అల్లాహ్ సన్నిహితులుగా నున్నవారు మరణించిన తర్వాత మరల జీవింతురని నుడువబడెను. మరల ఇట్లనబడెను. “నేను నా చమత్కారము చూపింతును. తన శక్తి ప్రదర్శించి నిన్ను లేపెదను.” కనుక ఈ నా మరల జీవితమనగా నా జీవిత ఉద్ధేశములు కాని ఈ రహస్యమును చాలా అల్ప సంఖ్యలో గ్రహించువారున్నారు. **సమాప్తం**

**దీని రెండవ శాఖ** ప్రచార ప్రకటనలు. తర్కవాదమును ముగించుటకు అల్లాహ్ అనుగ్రహముతో ఈ కార్యము కొనసాగుచున్నది. ఇంతవరకు ఇరువది వేల ప్రకటనలు ఇస్లామి వాదములను ఇతర జాతులకు అందజేయుటకు ప్రచురించబడినవి. ఇక ముందు కూడ అవసరము ప్రకారము సదా ప్రచురించబడును.

ఈ కర్మాగార **మూడవ శాఖ:** పర్యాటకులు, సత్యాన్వేషణ లో ప్రయాణించు వారు, ఇతర వివిధములైన అవసరాల కొరకు వచ్చువారున్నారు. వారు ఆకాశ కర్మాగారపు వార్త విని తన కోరికల ప్రోద్బలముతో పరిచయము పొందుటకు వచ్చుచుందురు. ఈ శాఖ కూడ అభివృద్ధిలో నున్నది. ఐనను కొన్ని రోజులలో తక్కువ కొన్ని దినాలు చాలా ఉత్సాహముతో పెద్ద సంఖ్యలో వత్తురు. కనుక ఈ ఏడు (7) సంవత్సరములలో అరువది (60) వేల కంటే ఎక్కువే అతిథులు వచ్చి యుండవచ్చును. వారిలో అభిరుచి గల వారికి ఉపన్యాసముల ద్వారా ఆధ్యాత్మిక లాభము అందించబడెను. వారి కష్టములను తీర్చబడెను. వారి బలహీనతను రూపు మాప బడెను. దీని జ్ఞానము అల్లాహ్‌కు ఎరుక. ప్రశ్నించు వారి ప్రశ్నలకు సమాధానముగా చేయబడు ఉపన్యాసములు గాని సమయాను సారముగా వివరించు పద్ధతి కొన్ని సందర్భాలలో రచనల కంటే నిస్సందేహముగా చాలా లాభదాయకముగా, తొందరలో హృదయా లో నాటుకొనునదిగా నిరూపించబడినది. ఈ కారణము వలననే సర్వ సందేశహరులు ఈ పద్ధతిని అవలంభించు వారు. అల్లాహ్ వచనములు ప్రత్యేకముగా వ్రాయబడి ప్రచురింప బడినవి. ఇవి తప్ప సందేశహరుల రచనలన్నియు సందర్భాను సారము ఉపన్యాస ముల వలే వ్యాపించుచున్నవి. సందర్భానుసారము అవసరముల సమయములలో వివిధ సభలలో పరిస్థితుల ప్రకారము ఆత్మ శక్తితో

ఉపన్యాసములు చేయుట సాధారణముగా సందేశహరుల పద్ధతై యుండెను. కాని తమ ఉపన్యాసములతో తను కేవలము విద్యార్హతలు చాటుటను ఒప్పుకొనువారు కాదు. లేదా తన బూటకపు తర్కము, సందేహాలతో కూడిన వాదముతో సాధారణ వ్యక్తిత్వము గలవారిని తమ వలలో వేసి తమ కంటే ఎక్కువ నరకమునకు అర్హులు చేయు ఉద్దేశముండును. వాస్తవానికి సందేశహరులు చాలా నిరాడంబర ముగా సంబోధించువారు, తమ హృదయములో ఉబికినవి ఇతరుల హృదయాలలో వేయువారు. వారి వచనములు పవిత్రత, పరిశు ద్ధత, సందర్భాను సారము అవసర ప్రకారముండేవి. వినువారికి వినోదముగా గాని గాధగా గాని సంభోధించక వారిని రోగ గ్రస్తులుగా, వివిధములైన ఆధ్యాత్మిక బాధలలో చిక్కుకొని యున్నది చూచి చికిత్సార్థము వారిని ఉపదేశించు వారు. గట్టి నిదర్శనములతో వారి అనుమానములను, భ్రమలను దూరము చేయువారు. వారి సంభాషణలో అల్పసంఖ్య లో పదాలున్న అర్ధములు మెండుగా నుండేవి. కనుక ఈ పద్ధతినే ఈ విధేయుడవలంభించును. వచ్చువారి, అవసరమున్న వారి అర్హతల ప్రకారము వారి అవసరాల ప్రకారము వారికున్న రుగ్మతలను దృష్టియందుంచి ఉపన్యాసములు చేయబడును. ۞ ఎందుకనగా చెడును గురించి దానిని ఆపుటకు

---

۞ ఇచట ఒక గాథ వ్రాయు యోగ్యమైనది ప్రస్తావించుట అవసరము. ఒకసారి నాకు అలీగఢ్ పోవుట సంభవించెను. మెదడు బలహీనత వలన నేను అధికముగా మాటలాడు శక్తి కలిగి లేకుంటిని. కొంత కాలము ముందు ఖాదియాన్‌లో తిరగబడి యుండెను. కనుక ఎక్కువగా మెదడు సంబంధమైన పని చేయలేకుంటిని. ఇప్పుడు కూడ నేను ఎక్కువగా మాటలాడలేను. ఆలోచనా శక్తి నశించినది. ఈ స్థితిలో అలీగఢ్‌లోని ఒక మౌల్వీ ముహమ్మద్ ఇస్మాయిల్ గారు నాతో కలియుటకు వచ్చిరి. వారు →

**అవసరమున్న సలహాలిచ్చుట, చెడిపోయిన గుణములను మరల స్థాపించుటకు ఈ పద్ధతిలో సంస్కరణ అసాధ్యము. ఈ కారణము వలననే అల్లాహ్ కొన్ని వేల సందేశహరులను, ప్రవక్తలను పంపెను.**

---

చాలా వినయంతో మతోపన్యాసమిచ్చుటకు కోరిరి. ఇట్లనిరి. చాలా కాలము నుండి మీ ఉపన్యాసము వినుటకు జనులు ఇష్టపడుచున్నారు. కనుక ఒక భవనములో ఏకమైనప్పుడు మీరు ఉపన్యసించుట ఉత్తమము. సత్యమును లోకుల ముందు ప్రకటించు కోరిక నాలో చిందులు వేసేది. కనుక నేను వారి కోరికను సంతోషముగా మన్నించితిని. జనుల సాధారణ సమూహము ముందు ఇస్లాం అనగానేమి? దీనినిపుడు లోకులు ఏమి భావించుచున్నారు? అను విషయములను విశదీకరించ గోరితిని. ఇన్‌షాఅల్లాహ్. ఇస్లాం వాస్తవికతను వివరించబడునని మౌల్వీ గారితో అనబడి యుండెను. కాని తర్వాత అల్లాహ్ వైపు నుండి నన్ను ఆపబడెను. ఎందుకనగా నా ఆరోగ్య స్థితి బాగుగా లేకుండెను. కనుక మెదడు శ్రమ కలిగించి శారీరక బలహీనతలో పడుటను అల్లాహ్ కోరలేదని నా నమ్మకము. కనుకనే ఉపన్యాసము నుండి ఆపెను. ఇంతకు ముందు ఇటులనే జరిగి యుండెను. అంతకుముందే దైవికుముగా పూర్వపు సందేశహరులలోని ఒక సందేశహరుడు నాతో స్వప్నములో కలిసి సానుభూతిగా ఇట్లు ఉపదేశించెను. మెదడును ఇంత కష్టపెట్టినచో నీవు రోగిష్టిగా మారెదవు. మొత్తముపై ఈ ఆటంకము అల్లాహ్ వైపు నుండే వుండెను. దీని వార్త మౌల్వీ గారికి తెలుపబడెను. వాస్తవమైన కారణమది. ఎవరైతే నా ఈ రోగపు ఉద్రిక్తతను స్వయముగా తిలకించిరో వారు తెలియని కారణమున నా ఆకాశవాణులను నమ్మక పోవచ్చును. కాని వాస్తవముగా నాకీ రోగమున్నదని గట్టి నమ్మకముండవచ్చును. లాహొూర్ ఆనరేరి మెజిస్ట్రేట్ అయిన డా॥ ముహమ్మద్ హుసేన్ గారు ఇంత వరకు నాకు చికిత్స చేస్తున్నారు. వారు సదా ఎక్కువ మెదడునకు సంబంధించిన కష్టములు ఈ రోగమున్నంత వరకు తగదని హితవు చేయుదురు. డా॥ గారు నా ఈ స్థితికి మొదటి సాక్షులు. నా పలువురు మిత్రులు ఉదా॥ →

వారి గౌరవ సహవాసము తో లాభము పొందుటకు ఆజ్ఞాపించెను. ఎందుకనగా ప్రతి కాలపు వారు కనులలో ప్రత్యక్షముగా ఉదహారణ ములు వీక్షించి వారిచ్చు బోధలను ఉపదేశములను తిలకించి

---

జమ్ము రాష్ట్రపు వైద్యులైన మౌల్వీ హకీమ్ నూరుద్దీన్ గారు సదా హృదయపూర్వకముగా నా సేవలో నిమగ్నమై యుందురు. లాహోర్‌లో నివసించు మున్షి అబ్దుల్ హఖ్ గారు అకౌంటెంట్ నా ఈ రోగపు కాలమందు చేసిన సేవను నేను వర్ణించలేను. వీరందరు సన్మిత్రులు నా ఈ పరిస్థితికి సాక్షులు. కాని విచారము! ఒక విశ్వాసి సద్గుణము కలిగి యుండును. కాని మౌల్వీ గారు నా ఈ కారణమును మనసు పూర్వకముగా ఒప్పుకోలేక చాలా అనుమానములతో అసత్యములాడెను. కనుక వారి మొత్తము ఉపన్యాసమును వారి ఒక స్నేహితులు డా॥ జమాలుద్దీన్ నామము గల వారు వారి అనుమతితో వ్రాసి జనులలో వ్యాపింపజేసిరి. క్రింద దాని సమాధానముగా వ్రాయుదును.

**ఆక్షేపణ:–** నేను వారితో (అనగా ఈ విధేయునితో అలీగఢ్‌లో) రేపు శుక్రవారము మతోపదేశమివ్వమని అన్నప్పుడు వారు దీనికి వాగ్దానము కూడ చేసిరి. కాని ఉదయము నేను ఆకాశవాణి ద్వారా మతోపదేశముతో ఆపబడి నానని ఉత్తరము ముట్టెను. ఉపదేశపు అశక్తత, పరీక్ష భయము వలన నిరాకరించిరని నా అనుమానము, ఆలోచన.

**సమాధానము:–** మౌల్వి గారి ఈ ఆలోచన కేవలము అనుమానము. అనుమానించుట ధర్మము తీవ్రముగా నిషేధించిన వాటిలోనిది. పుణ్యాత్ముల గుణము కాదు. దీనిలో ఇసుమంత కూడ సత్యము లేదు. కేవలము అలీగఢ్‌నకు వచ్చి ప్రత్యేకముగా ఈ సమయమున ఆకాశవాణి దావా చేసినచో నిస్సందేహముగా అనుమానించుటకు ఒక కారణ ముండెను. నేను మౌల్వీ గారి విద్యార్హతల గొప్పదనమును చూచి వారి ప్రావీణ్యతతో భయపడి ఆక్షేపన తెలపి వారితో తప్పించుకొనుటకు సాకు పలికితినని ఆలోచించవలసియుండెను. కాని నేను అలీగఢ్ ప్రయాణము కంటె ముందు ఈ ఆకాశవాణి దావాను మొత్తము దేశములో ప్రకటించి యున్నాను.

వాటిననుసరించు టకు ప్రయత్నించవలెనని పంపెను. నీతి మంతులు, పుణ్యాత్ముల సహవాసము ధర్మములో తప్పనిసరి కానున్నచో అల్లాహ్ తమ మాటలను, బోధను, ప్రవక్తలను, సందేశహరులను మరో విధముగా కూడ పంపేవాడు. లేదా ఆరంభ

బరాహీనే అహ్మదియ్య అధిక స్థానాలలో దీని చర్చ గలదు. నేను ఉపన్యాసము చేయటలో అశక్తునినైనచో అనుకూల, ప్రతికూల సభలలో నేను ప్రసంగించినవి ప్రచురించబడిన సుర్మయె చష్మ్ ఆర్యా మొదలగునవి నా ఇట్టి అశక్తతతో ఎట్లు ప్రకటితమయ్యేవి. వేల సంఖ్యలో వివిధ ప్రకృతి, స్వభావము సామర్థ్యము గల వారితో సదా మెదడును కష్టపెట్టి చేయు నా వైభవోపేతమైన ఉపన్యాసముల పరంపర ఈ రోజు వరకు ఎట్లు సాగేది? విచారము! ఈ కాలపు ధర్మపండితులపై విచారము! వారిని ఈర్ష్యా జ్వాలలు లోలోపలే తిని వేసినవి. జనులకు ధర్మము నీతి నిజాయితి సూత్రములు, అన్నదమ్ముల వలే వ్యవహారము పరస్పర అభిమానమును గూర్చి సదా భోధింతురు. సభా వేదికల నుండి దీనిని గూర్చి పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను వినుపింతురు. కాని స్వయముగా ఆ ఆదేశములను ముట్టనైనా ముట్టరు.

ఓ ఆచార్య! అల్లాహ్ మీ కనులు తెరుచుగాక! అల్లాహ్ తమ దివ్య వాణి ద్వారా ఒక దాసునిని ఏదో ఒక వివేకముతో ఒక కార్యము నుండి ఆపుట అసాధ్యమా ? ఈ ఆపుదల రెండవ కారణము మీ లోపలి గుణముల పరీక్ష కూడ యుండవచ్చును. మీకు పోలియున్న సామర్థ్యము గలవారి అపవిత్ర విషయములు కూడ ఈ సందర్భమున బయల్పడ వచ్చును. మీ విద్యా పరిజ్ఞానముతో నేను భయపడు విషయమునకు నా సమాధానము. ఎవరైతే అంధకారము, ఇంద్రియ దౌర్జన్యములలో చిక్కుకొని యున్నవారు ప్రపంచపు మొత్తము తత్వజ్ఞానము సహజముగా సముదాయముగానున్నను నీ దృష్టిలో మరణించిన పురుగు కంటే ఎక్కువ మర్యాద లేదు. కాని మీరు ఆ స్థాయి జ్ఞానము గలవారేమి కాదు. కేవలము పురాతన ఆలోచనలు గల వట్టి పండితులు (ముల్లాలు) మీరు. చీకటి ఆలోచనలు గల ముల్లాలలో గల నీచత్వము మీలో నున్నది. తరచుగా నా వద్దకు పరిశోధకులు సంపూర్ణ →

కాలము వరకే ప్రవక్తృత్వమును పరిమితము చేసి భవిష్యత్తులో సదా కొరకు ప్రవక్తృత్వము, దేవదూత్యము, ఆకాశవాణి పద్ధతిని ఆపివేయువాడు. కాని అల్లాహ్ ప్రగాఢమైన సూక్ష్మజ్ఞానము,

---

కలలలో విశాల పరిజ్ఞానము గలవారు వత్తురను విషయము మీరు గుర్తించాలి. వారు రహస్య జ్ఞానమును పొందుచుందురు. వారికెదురుగా మిమ్ములను నేను పాఠశాల విద్యార్థి అనినను అది కూడ మిమ్ములను గొప్పగా గౌరవించినట్లగును. కాని దానికి మీరు అర్హులు కారు.

ఇప్పటికి మీ భ్రాంతి కలిగించు శక్తి దూరమై అనుమాన అనుభూతులు తక్కువ గానిచో నేను అల్లాహ్ దయానుగ్రహముతో మీ సమక్షములో ఉపన్యసించుటకు సిద్ధముగానున్నాను. వ్యాధి వలన ఇపుడు నేనైతే దూరప్రాంత ప్రయాణము చేయలేను. మీరు సమ్మతించినచో పంజాబ్ ముఖ్య నగరమైన లాహొర్‌లో తమ ఖర్చులతో ఉపస్థితైనచో ఈ పరీక్షకు సిద్ధముగానున్నాను. గట్టి వాగ్దానమిది. మీ సమాధానమున కెదురుచూస్తాను.

**ఆక్షేపణ:**–ఈ వ్యక్తి కేవలము అనర్హుడు, అయోగ్యుడు, విద్యార్హతలు లేనివాడు.

**సమాధానము:**–ఓ మహాషయా నాకు ప్రపంచ వివేకముగా విజ్ఞానపు ఏ దావా లేదు. ఆత్మను ప్రకాశింపజేయని ఈ ప్రపంచ జ్ఞానము, యుక్తులను నేనేమి జేయుదును. అవి అంతర్మాలిన్యములను రూపుమాప లేవు. వినయ విధేయతను పుట్టించలేవు. అదియునుగా చిలుమును అధికముగా చేసి నాస్తికమును పెంచును. అల్లాహ్ అనుగ్రహము నాకు సహాయపడి పాఠశాలలో గాక ఆకాశపు శిక్షకునిచే లభించు విద్య నొసంగెను. ఇదే నాకు సరిపోవును. నన్ను నిరక్షరాస్యుడనినచో నాకెట్టి భంగము కలుగక గర్వకారణము. ఎందుకనగా నాకే గాదు సర్వ ప్రపంచపు మార్గదర్శనమైన సర్వ జనులకు సంస్కరించుటకు పంపబడిన వాడు కూడ నిరక్షరాస్యులు గానే యుండిరి. విజ్ఞాన గర్వము గల తల పుట్టె ఎన్నటికి అర్హత గలదని →

వివేకము ఎన్నటికి ఒప్పుకోలేదు. అవసరమైన సమయాలలో అనగా అల్లాహ్ భక్తి, అల్లాహ్ ఆరాధన, ధర్మ నిష్ఠ, పరిశుభ్రత మొదలగు విషయములలో వ్యత్యాసము వచ్చినప్పుడల్లా పుణ్యాత్ములు అల్లాహ్‌తో

---

నేను భావించను. దాని బాహ్య అంతర్గతము అంధకారముతో నిండి యున్నది. పవిత్ర ఖుర్‌ఆన్ తెరిచి గాడిద ఉదాహారణను శ్రద్ధగా చదువుము. అది చాలదా ?

**ఆక్షేపణ:–** దివ్య బోధను గూర్చి అతనితో కొన్ని ప్రశ్నలేసినపుడు అర్థములేని సమాధానములిచ్చి మౌనము వహించెను.

**సమాధానము:–** సంపూర్ణ అర్థము నిచ్చు సమాధానమిచ్చినది నాకు జ్ఞాపకమున్నది. కొంతైనా తెలివి న్యాయ వంతునికది సరిపోయియుండెను. కాని మీరు దానిని గ్రహించ లేదు. దీనిలో ఎవరి దోషము దాగియున్నది మీదా? మరొకరిదా? ఆ ప్రశ్ననే ఒక పత్రికలో ప్రచురించి మరోసారి తన సంతోషమును పరీక్షించుకొనుము.

**ఆక్షేపణ:–** ఇట్టి శ్రేష్టమైన, ఘనత గల రచనల రచయిత ఈ మహాశయు డేనను నమ్మకమెన్నటికి కలుగదు.

**సమాధానము:–** హజ్రత్ ముమహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను కనులారా చూచిన ఆ అవిశ్వాసులకు కూడ నమ్మకము కలుగనప్పుడు మీరెట్లు నమ్ముదురు ? గుప్తముగానున్నందున సందేశహరుని అద్భుత కృత్యములు వారిపై స్పష్టముగాక వారు అతని నోట వెలువడు ఈ పరిపూర్ణ వాక్యములు, అల్లాహ్ జనులను వినుపించు ఈ ఖుర్‌ఆన్ సర్వ వచనములు యదార్థముగా ఇతరుల వచనములే, రహస్యముగా ఉదయము సాయంత్రము అతనికి నేర్పబడునని అనుచుండిరి. ఒక విధముగా ఆ అవిశ్వాసులు నిజమేయనిరి. మౌల్వీ గారి నోట నుండి కూడ సత్యమే వెలుబడినది. ఎందుకనగా నిస్సందేహముగా పవిత్ర ఖుర్‌ఆన్ వచనముల పరిపూర్ణత, వివేకము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మేధ శక్తితో చాలా గొప్పవి. ఇంతేగాక సర్వప్రాణుల శక్తి కందనివిగా నున్నవి. సంపూర్ణ తెలివి గల, శక్తిమంతుడు తప్ప ఆ వచనములు ఎవరితో →

దివ్యబోధ పొంది ఉదాహ రణగా ప్రపంచమునకు మేలు చేయుచుండిరి. ఈ రెండు ప్రకరణములు పరస్పరము అవినాభావ సంబంధము గలవి. సదా అల్లాహ్‌కు ప్రాణుల సంస్కరణ శ్రద్ధ

వెలుబడవు. ఈ విధముగనే ఈ విధేయుడు రచించి ప్రచురించిన గ్రంధములు వాస్తవమునకు పరోక్ష సహాయ ఫలితము. ఈ విధేయుని సామర్థ్యము యోగ్యత కంటే చాలా ఉత్తమమైనవి. మౌల్వీ గారి ఆక్షేపణతో బరాహీనే అహ్మదియ్యలో వ్రాయబడిన ఒక భవిష్యవాణి పూర్తి అయినందుకు కృతజ్ఞతలు. అదేమనగా ఈ రచనను చదివి కొందరు ఈ గ్రంధము ఈ వ్యక్తి వ్రాసినది కాదని అందురు. بَلْ أَعَانَهُ عَلَيْهِ قَوْمٌ آخَرُوْنَ (బరాహీనే అహ్మదియ్య పుట - 239 చూడుము)

**ఆక్షేపణ:-** సయ్యద్ అహ్మద్ అరబ్‌ను నేను నమ్మదగిన వారిగా ఎరుగుదును. వారు నాతో స్వయముగా ఇట్లనువారు. "నేను రెండు మాసముల వరకు వారివద్ద వారి ప్రత్యేక భక్తుల వర్గములోనుంటిని అప్పుడప్పుడు అన్వేషణ నిమిత్తము ప్రత్యేక సమయాలలో ఉపస్థితై చూచినదేమనగా వారి వద్ద జ్యోతిష్య పరికరములు గలవు. వాటిని వారుపయోగింతురు.

**సమాధానము:-**

تَعَالَوْا نَدْعُ أَبْنَآءَنَا وَأَبْنَآءَكُمْ وَنِسَآءَنَا وَنِسَآءَكُمْ
وَأَنْفُسَنَا وَأَنْفُسَكُمْ ثُمَّ نَبْتَهِلْ فَنَجْعَلْ لَّعْنَةَ اللهِ عَلَى الْكَاذِبِيْنَ
(ఆలె ఇమ్రాన్-3:62)

నేను వ్రాసిన అల్లాహ్ సూక్తులే నా సమాధానము. నా వద్ద రెండు మాసముల వరకున్న సయ్యద్ అహ్మద్ గారెవరో నాకు బొత్తిగా జ్ఞాపకము లేదు. వారే పరికరములను చూచిరో అడుగుటకు వారిని నా ముందు ప్రవేశ పెట్టు బాధ్యత కూడ మౌల్వీ గారిదే. అదియునుగాక ఇంతవరకు నేను బ్రతికేయున్నాను మరి మౌల్వీగారే రెండు మాసముల వరకుండి చూడవచ్చు గదా? ఏ అరబీ, అజమీ అవసరమేమి?

**ఆక్షేపణ:-** దివ్యవాణి పదములను శ్రద్ధగా చూచినచో అవి నాకు దివ్యవాణియని నమ్మకము కలుగదు.

→

యున్నచో అతని ప్రత్యేక అనుగ్రహముతో దృష్టి ప్రసాదించి తనకు ఇష్టమైన మార్గముపై స్థిరత్వము నొసంగిన వారు కూడ వచ్చుట చాలా అవసరము. సృష్టి సంస్కరణ ఘన కార్యము. కేవలము

---

**సమాధానము:–** అల్లాహ్ كَذَّبُوا بِاٰيٰتِنَا كِذَّابًا (అన్నబ–78:29) అనగా ఎవరి కొరకు నుడివి యుండెనో వారికి కూడ నమ్మకము కలుగలేకుండెను. ఫిర్ఔన్‌కు నమ్మకము కలుగలేదు, యూదుల పండితులకు తెలివిమంతు లకు నమ్మకము కలుగ లేదు. అబూజహల్, అబూలహబ్‌లకు నమ్మకము కలుగలేదు. కాని ఆత్మశుద్ధి గలవారికి, హృదయులకు నమ్మకము కలిగెను.

این سعادت بزور بازو نیست          تانہ بخشد خدائے بخشندہ

అనగా: ఈ సత్కారము కండబలముతో లభించదు. ప్రసాదించే అల్లాహ్ తఆలా ప్రసాదించనంత వరకు.

**ఆక్షేపణ:–** వాజ్యము చేయుట మహత్యాలకు విరుద్ధము. అంగీకరించని వాడు వచ్చి చూడవలెనను వాజ్యములు అసత్యములు.

**సమాధానము:–** ఈ మాటలు మానవునివి కావు. ప్రతి దావా మూలము అందువాని వైపునవి. అటువంటపుడు ఏ సత్య వాది వీటిని అసత్యమన గలడు. శక్తిమంతునికి మించిన మాట ఏ సందేశహరుడు కూడ ప్రవేశ పెట్టలేడు. కాని ఇట్లు చెప్పుట ఒక సందేశహరుడు గాని, ప్రవక్త గాని, హదీసు పరిజ్ఞానము గలవాని ద్వారా అల్లాహ్ వైపు నుండి యున్నను అయోగ్యమా?

**ఆక్షేపణ:–** నేను సమావేశమై పూర్తి అవిశ్వాసినై పోయాను. ఏకేశ్వరవాది ఎవడైనా వారితో సమావేశమైనచో వారి భక్తునిగా యుండడని నా అభిప్రాయము. వారి ప్రార్థన (నమాజ్) అంతిమ సమయములో అగును. ఉమ్మడి ప్రార్థనకు కట్టుబడి లేరు.

**సమాధానము:–** మౌల్వీ గారి అవిశ్వాసమునకెంత మాత్రము నాకు చింత లేదు. కాని వారి అబద్ధము, అపవాదము, మిక్కిలి అనుమానాలపై చాలా ఆశ్చర్యముగా నున్నది. ఓ దయామయుడా! ఓ అల్లాహ్! మార్గదర్శులు, ఉపదేశకులు, సంరక్షులు ఇట్టివారు గల ఈ సమాజమును కనికరించుము.

వ్రాతలపై ఆధారపడి సఫలీకృతమగునని తలచుట నిస్సందేహము గా, నమ్మకముగా తప్పిదము. దీని కొరకు ఆది నుండి అల్లాహ్ పవిత్ర సందేశహరులు నడిచిన మార్గమును అవలంభించుట

---

ఓ ప్రేక్షకులారా! ఈ ఆక్షేపణను కూడ ఆలకించుడు. ఇది ఈర్ష్య, లోభితనముతో మౌల్వీ గారి నోట వెలువడినది. ఈ విధేయుడు కొన్ని రోజులు ప్రయాణికుని వలే అలీగఢ్‌లో యుండెను. ప్రయాణికులకు ఇస్లాం కొన్ని ధర్మశాస్త్రీయ సడలింపులు ప్రసాదించినది. వాటి నుండి శాశ్వతము గా విముఖత తెలుపుట భక్తిహీనతగా పరిగణించబడినది. ఈ విషయములన్నిటి సడలింపు నా కొరకు ఆవశ్యకమై యుండెను. కనుక నేను చేయవలసినదే చేసితిని. నేను ఆ కొన్ని రోజులు విడిదిలో కొన్ని సమయాలలో ఇస్లాం పద్ధతి ప్రకారము రెండు ప్రార్ధనలను కలిపి చదివితిని. ఒకప్పుడు జుహర్ అంతిమ సమయమున జుహర్, అసర్ రెండు ప్రార్ధనలను కలిపి చదివితిని. దీనిని నేను నిరాకరించడము లేదు. కాని ఏకేశ్వర వాదులు అప్పుడప్పుడు గృహములలో కూడ ప్రార్ధనలను కలిపి చదువుదురు. నేను ఈ కొన్ని రోజులలో మస్జిదులలో పోవుటకు బొత్తిగా ప్రయత్నించలేదు కాని అస్వస్థత, ప్రయాణములో నున్నను పూర్తిగా ప్రార్ధనలను వదలలేదు. కనుక శుక్రవారపు ప్రార్ధన మౌల్వీ గారి వెనుక చదివినది వారికి తెలిసియుండవచ్చును. ఇప్పుడు నాకు ఆ ప్రార్ధనపై సందేహమేర్పడినది. నేను సదా ప్రయాణములో మస్జిదులలో హాజరగుటకు అసహ్యముగా భావింతును. కాని అల్లాహ్ శరణము దీని కారణము సోమరితనము గాని అల్లాహ్ ఆదేశాల తిరస్కారము కాదు. వాస్తవ కారణమేమనగా ఈ కాలములో మన దేశపు అధిక మస్జిదుల పరిస్థితి చాలా అధ్వానము, విచారకరముగా అగుచున్నది. ఆ మస్జిదుల లో పోయి మీరు నమాజ్ చదివించుటకు సంకల్పించినచో నమాజ్ చదివించు పదవి వారు అయిష్టపడి వర్ణవిహానులగుదురు. వారిని అనుసరించినచో సందేహమేర్పడును. ఎందుకనగా వారు నమాజ్ చదివించునదొక వృత్తిగా చేసికొనియున్నారనునది ప్రత్యక్షముగా→

అనివార్యము. ఇస్లాం పాదము మోపినప్పుడే ఈ ప్రభావితమైన పద్ధతిని ఇతర ధర్మములలో దీని దృష్టాంతము లేని విధముగా గట్టిగా స్థిరపరచెను. సంఖ్యలో పదివేల కంటె అధికమైన ఈ వర్గము ప్రగాఢ నమ్మకము, విధేయత, ప్రబల ప్రయత్నము, సంపూర్ణ శ్రద్ధతో సత్యమును పొందుట, సత్యవారమును ఎవరు చూపగలరు. నిస్సందేహముగా మూసాను కూడ ఒక బృందములభించి యుండెను. కాని ఎదురు దిరుగునది. అవిధేయత గలది ఆధ్యాత్మిక సహవాసము సత్యములో చాలా దూరము, త్యజించబడినదై యుండెను. ఈ విషయాన్ని బైబిల్ చదువువారు, యూదుల చరిత్రపై

ఋజువగును. వారు ఐదు పూటలు ప్రార్థనా చేయక ఒక దుకాణము వలే ఆ సమయాలలో పోయి తెరిచెదరు. ఆ దుకాణముపైననే వారి వారి కుటుంబ బ్రతుకు దెరువు గలదు. కనుక ఈ వృత్తి వృద్ధి, వియోగ పరిస్థితిలో న్యాయస్థానములను కూడ ఆశ్రయించడమైనది. మౌల్వీలు ఇమామత్ డిగ్రీ కొరకు అపీల్‌పై అపీల్ చేయుచు తిరుగుదురు. కనుక ఇది ఇమామత్ కాదు అన్యయార్జితపు అసహ్య పద్ధతి. మీరు కూడ ఇటువంటి స్వప్రయోజన పరత్యములో చిక్కుకొనిన వారు కారా? ఇట్టి పరిస్థితిలో చూచిచూచి తమ విశ్వాసమును వ్యర్థపరచుటకు ఏ వ్యక్తి స్థిరమగును. మస్‌జిద్‌లలో దాంబికులు ప్రోగగుటను హదీసులలో అంతిమ కాలపు లక్షణ అనే ప్రస్తావన గలదు. ఆ భవిష్యవాణి మస్‌జిద్‌లలో నిలబడి నోటితో పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదువుదురు కాని వారి హృదయాలలో రొట్టెలను లెక్కించు ముల్లాల గురించి గలదు. జుహర్, అసర్ గాని మగ్రిబ్, ఇషాను ప్రయాణ స్థితిలో కలిపి చదువుటను ఎప్పుడు నిషేధించబడినదో నేనెరుగను. ఆలస్యముగా చదువరాదని ఎవరు తీర్పు చేసిరి. మీ దృష్టిలో మృతుడైన తమ సోదరుని మాంసము తినుట ధర్మమే, కాని ప్రయాణ సమయములో జుహర్, అసర్ కలిపి చదువుట పూర్తిగా అధర్మమా?

اتقوا الله ايها الموحدون فان الموت قريب والله يعلم ما تكتمون **సమాప్తం**

దృష్టి సారించు వారూ చాలా బాగుగా ఎరుగుదురు. కాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బృందము తమ ప్రవక్త మార్గములో ఐక్యమత్యము, ఆధ్యాత్మిక బంధుత్వము నేర్పరచుకొని ఇస్లామీ సోదరభావము ప్రకారము నిజముగా శరీరపు ఒకే అవయువముగా అయియుండెను. వారి నిత్య జీవితపు వ్యవహారములు, ప్రత్యక్ష పరోక్షములో ప్రవక్తృత్వపు కాంతులు వారందరు హజ్రత్ ముమహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చిత్రపటము వలె నున్నట్లు యుండిరి. కనుక ఈ మహత్యమైన అంతర్మార్పు వలన తుచ్ఛమై విగ్రహారాధులు సంపూర్ణ దేవారాధన చేయసాగిరి. ప్రతిక్షణము ప్రపంచ కార్యములలో మునిగియుండు వారు యదార్థ ప్రియుని మార్గములో నీటివలె తమ రక్తములను ప్రవహింపజేయునట్టి సంబంధము నేర్పర్చుకొనిరి. ఇదొక నమ్మదగిన సందేశహరుని సహవాసములో నిర్మల హృదయముతో వయస్సు గడిపిన ఫలితమిది. కనుక ఈ కారణము వలననే ఈ విధేయుడు ఈ పరంపరను కొనసాగించుటకు పంపబడెను. సహవాసమునందున్న వారి వలయము మరింత విశాలంగా చేయదలచెను. విశ్వాసము, నమ్మకము, ప్రేమను పెంపొందించ గోరువారు రాత్రింబవళ్ళు సహవాసములో యుండవలెనని కోరును. ఈ విధేయునికి ప్రత్యక్షమైన కాంతులు వారిపై కూడ ప్రత్యక్షము కావలెను. ఈ విధేయునికి నొసంగబడిన అభిరుచి వారికి కూడ ప్రసాదించబడవలెనని కోరును. ఫలితముగా ఇస్లాం ప్రకాశము సాధారణముగా ప్రపంచములో వ్యాపించవలెను. తిరస్కారము, అనుమానపు నల్లని మచ్చ ముస్లింల నొసట శుభ్రపడుగాక ! దీని శుభవార్తనిచ్చి అల్లాహ్ నన్ను పంపెను. ఇట్లనెను

بخرام کہ وقت تو نزدیک رسید و پائے محمدیاں بر منار بلند تر محکم اُفتاد

(అనగా లెమ్ము! నిర్ణీత ఘడియ రానే వచ్చినది. ఇప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుయాయులు ఎంతో ఎత్తైన గోపురమును గతము కంటే అధిక సామర్థ్యముతో త్వరలోనే ఎక్కబోతున్నారు.)

ఈ కర్మాగారపు **నాల్గవ శాఖ** లేఖలు. ఇవి సత్యాన్వేషులకు, గాని సానుభూతిపరులకు వ్రాయబడును. కనుక ఇంతవరకు తొంబది (90) వేల కంటే అధిక సంఖ్యలో వచ్చిన లేఖలకు సమాధానము పంపబడెను. ఈ కార్యక్రమము జరుగుచునే యున్నది. ప్రతి మాసములో సుమారు మూడు వందల నుండి ఏడు వందలు లేదా వెయ్యి వరకు లేఖల రాకపోకలుండును.

ఈ కర్మగారపు **ఐదవ శాఖ** అల్లాహ్ తన ఆకాశవాణి దివ్యబోధతో స్థాపించినదేమనగా భక్తులు విధేయతా ప్రమాణము చేయువారిది. కనుక అతడు ఈ పరంపరను స్థాపించు సమయమున నాతో ఇట్లు నుడివెను. భూభాగమందు దుష్టత్వము ప్రళయ మాడుచున్నది. నీవిపుడు ఒక ఓడను సిద్ధపరచుము. ఈ ఓడ ఎక్కిన వాడు మునుగుట నుండి ముక్తి పొందును. నిరాకరించు వానికి మరణము తథ్యము, మరిట్లనెను. నీ చేతికి చేయి అందించిన వాడు నీ చేతికి గాక అల్లాహ్‌కు చెయ్యి అందించును. ఆ అల్లాహ్ నాకు ఇట్లు శుభవార్తనందించెను. నేను నీకు మరణమిచ్చి నా వైపు లేపుకొందును. కాని నీ నిజమైన భక్తులు, నిన్ను ప్రేమించు వారు ప్రళయ దినము వరకుందురు. సదా నిరాకరించు వారిపై వారికి అధికారముండును.

అల్లాహ్ తమ చేతులతో స్థాపించిన ఈ **ఐదు** విధముల పరంపర ఇది. సాధారణ దృష్టి గలవాడు కేవలము రచనలను తప్పనిసరని భావించును. ఇతర శాఖలను అనవసరము, వ్యర్థమని

భావించును. కాని అల్లాహ్ దృష్టిలో ఇవన్నియు ఆవశ్యమైనవి. అతడు సంకల్పించిన సంస్కరణ ఈ ఐదు పద్ధతులనపయోగించ నిదే సంస్కరించబడదు. అయినను ఈ మొత్తము కార్యక్రమము అల్లాహ్ ప్రత్యేక సహాయము, ప్రత్యేక అనుగ్రహముపై ఆధార పడియున్నది. దీని అంతిమము కొరకు అతడే చాలును, అతని శు భమైన వాగ్దానములు నమ్మదగినవి కాని అతని ఆదేశము, ప్రేరణతో ముస్లింలను సహాయము చేయుటకు పురిగొలుపబడును. అదెట్లనగా గడిచిన అల్లాహ్ సందేశహరులందరు కష్టములు కలిగినపుడు శ్రద్ధచూపియున్నారు. కనుక ఆ శ్రద్ధ చూపుట కొరకు ఈ ఐదు శాఖలను ఉత్తమముగా విస్తారముగా కొనసాగించుటకు ఎంతమంది ముస్లింల సహాయమవసరమని నా ప్రశ్న. ఉదాహరణ గా ఒక రచన విభాగమును పూర్తి ప్రచురణను మన బాధ్యతగా భావించినచో దీనిని నెరవేర్చుటకు ఎంత ధనము అవసరమో ఆలోచించ వలసి యుండును. ఎందుకనగా వాస్తవము గా ప్రచురణ మాత్రమే మనకవసరమైనచో సూక్ష్మ దృష్టితో పరిశోధనతో నిండియున్న మన ధర్మ రచనలు సత్యాన్వేషులకు సన్మార్గమున పడవేయునవి, తొందరగా మరియు అధిక సంఖ్యలో చెడు బోధల నుండి ప్రభావితమై అపాయకరమైన దుష్టస్థితిలో చిక్కుకొనిన దేశములో మన ఈ గ్రంథములు వ్యాపించవలెనని ప్రతి సమయము న దృష్టిలో నుండవలెను. అంతేగాక ప్రతి సత్యాన్వేషుని చేతిలో ఆ గ్రంథములు ఉండవలెను. కాని మన గ్రంథములు విక్రయించుచు వ్యాపింపజేసి ఈ ఉద్దేశమును పొందుట అసాధ్యమని సదా మనము దృష్టియందుంచు కోవలెను. కేవలము విక్రయించుటకు గ్రంథముల ను ముద్రించుట, స్వలబ్ధి కొరకు ధర్మమును ప్రపంచముతో కలిపివేయుట చాలా నీచమైన పద్ధతి. దీని వలన మనము

తొందరలో తమ గ్రంథములను ప్రపంచము నందు వ్యాపింప చేయలేము. అంతేగాక ఆ గ్రంథములను లోకులకు అంద జేయలేము. ఒక లక్ష గ్రంథములు ఉచితముగా పంచినచో నిస్సందేహముగా ఇరువది రోజులలో అవన్ని గ్రంథములు దూరదేశాలకు అందజేయడమే గాక ప్రతి వర్గమునకు ప్రతిచోట వ్యాపింప జేయవచ్చును. ప్రతి సత్యాన్వేషునికి, న్యాయమును అభిలాషించు వానికి అందించవచ్చును. మరింత ఉత్తమ కార్యక్రమము వదిలి అమ్మినచో బహుశః ఇరువది సంవత్సరములలో కూడ మనము పూర్తి చేయలేము. విక్రయ స్థితిలో ఎవరు ఎప్పుడు కొంటారని గ్రంథములను పెట్టెలలో భద్రపరచి వేచియుండ వలసి యుండును. ఈ పొడుగాటి నిరీక్షణ కాలములో మనలో ఎవరైనా ఈ ప్రపంచమునే విడిచిపోయినచో గ్రంథములు పెట్టెలలో భద్రంగా యుండవచ్చును. కనుక అమ్మకపు వలయము చాలా చిన్నగా నుండి మూల ఉద్దేశమును ఆటంకపరచి కొన్ని సంవత్సరముల పనిని శతాబ్దాల వరకు సాగించును. ఇంతవరకు ఎ ఒక్క ధైర్య వంతుడు, విశాల హృదయ ముస్లిం ధనవంతుడు మన నవీన రచనలను ఎక్కువ సంఖ్యలో కొని కేవలము అల్లాహ్ కొరకు పంచిపెట్టుటకు ముందుకు రాలేదు. క్రైస్తవ మిషన్ వలే ఇస్లాంలో ఈ కార్యక్రమములో సహకరించగల ఏ సోసైటి కూడ లేదు.۞ అదిగాక వయస్సు నమ్మకము కూడ లేదు. అటులైనచో మనము పొడుగాటి వయస్సును

۞ బ్రిటిష్, ఫారన్ బైబిల్ సొసైటి స్థాపించబడినప్పటి నుండి అనగా ఇరువదొక్క సంవత్సరములలో క్రైస్తవ ధర్మ సహాయార్థము ఏడు కోట్ల కంటే అధిక మత గ్రంథములు పంచి ప్రపంచములో వ్యాపింప జేసినదని చెప్పబడును. ఈ కాలపు సోమరి ముస్లిం ధనవంతులు అక్టోబర్, నవంబర్ క్రీ.శ. 1890 పత్రికలలో ప్రచురించబడిన ఈ వ్యాసమును శ్రద్ధగా

నమ్మి దీర్ఘ కాలపు నిరీక్షణలో యుండలేము. కనుక నేను ఆరంభము నుండి తన మొత్తము రచనలను చేతనైనంత వరకు గ్రంథముల అధిక భాగము ఉచితముగా పంచవలెనను పద్ధతిని నిర్ణయించినాను. ఫలితముగా సాధారణముగా, తొందరలో సత్యకాంతులతో నిండియున్న ఈ గ్రంథములు ప్రపంచమంతట వ్యాపించును. కాని నా స్వంత శక్తి ఈ పెద్ద భారము మోయు యోగ్యతలేనిది. అదిగాక ఇతర శాఖల వ్యయము కూడ దీనితో ముడిబడి యుండెను. దీని వలన ఈ రచన, ముద్రణ కార్యక్రమము ఒక హద్దు వరకు సాగి ఆగిపోయెను. ఇంత వరకు కూడ ఆగి యున్నది. ఈ పరంపర మొత్తము శాఖలను అల్లాహ్ ఒకే దృష్టితో చూచెను. వీటన్నిటిని సమానముగా పూర్తిచేసి స్థాపించగోరెను. కాని ఈ పంచ శాఖల వ్యయము చాలా యున్నందున సన్మిత్రుల ప్రత్యేక శ్రద్ధ, కనికరమెంతో అవసరము. ఈ ధర్మ ఖర్చుల వాస్తవ ఖర్చుల వివరములు వ్రాయదలచినచో చాలా పొడుగాటి పట్టిక అగును. కాని ఓ సోదరులారా! ఉదాహరణగా మీరు వచ్చిపోవు అతిథుల సంఖ్యనే చూడుడు. ఏడు సంవత్సరల కాలములో అరువది వేల కంటే అధిక సంఖ్యలో అతిథుల రాకపోకలు జరిగినవి. ఈ అతిథుల సేవ, ఆతిథ్యము, విందుల కొరకు ఎంత వ్యయమైనదో ఆలోచించుడు. వారి కొరకు వేసవి, చలికాలములలో విశ్రాంతి నిమిత్తము ఏ సౌలభ్యములను సమకూర్చవలసి వచ్చినదో ఆలోచించుడు. ఇంతపెద్ద సంఖ్యలో నున్న అతిథుల అవసరములను వారి హెూదాల ప్రకారము ఎట్లు సమకూర్చబడినది చూచి ఒక

---

చదవవలెను. ఈ గ్రంథములు విక్రయించు వారు ముద్రించినారా? లేదా ఒక జాతి సొసైటీ తమ ధర్మ సహాయార్థము ఉచితముగా పంచినదా? ఆలోచించవలెను. ***సమాప్తం.***

దూరదృష్టి గలవాడు ఆశ్చర్య పోవును. ఇక ముందు కూడ ఈ ఘనకార్యము ఎట్లు సాగును.

ఈ విధముగనే ఆంగ్లము, ఉర్దులో ఇరువది వేల కరపత్రములు ముద్రించబడినవి. పన్నెండు (12) వేల కంటే అధికమైనవి ప్రతికూల నాయకుల పేర రిజిస్ట్రీ ద్వారా పంపబడినవి. భారత దేశంలో ఒక క్రైస్తవ గురువును విడువకుండా అందరిపేర ఈ కర పత్రములు రిజిస్ట్రీ ద్వారా పంపబడినవి. అంతేగాక ఐరోపా, అమెరికా దేశాలలో కూడ రిజిస్ట్రీ ద్వారా ఈ కర పత్రములు పంపబడినవి మరి ఈ ఖర్చులను ఆలకించినచో ఎట్లు భరించినది ఆశ్చర్యపోక తప్పదు. ఇవి చాలా ఎక్కువ మొత్తములో గలవు. ప్రతి నెల పంపబడు ఈ పత్రముల ఖర్చులను లెక్కించినచో చాలా పెద్ద మొత్తమగును. దీని సహాయ మార్గమేదియును ఇంతవరకు కానరాదు. ప్రమాణము చేసి భక్తులై ఈ పరంపరలో చేరినవారు సత్యాన్వేషణలో నా వద్ద యుండగోరి వారి వ్యయము కొరకు కూడ నా దృష్టి ఆకాశము వైపునున్నది. ఈ పంచశాఖలను స్థిరపరచుటకు ఆ సర్వశక్తి మంతుడే మార్గము చూపునని నాకు తెలుసు. అతని ప్రత్యేక అభిప్రాయముతో ఈ కార్యక్రమ పునాది గలదు. కాని ప్రచార దృష్టితో జాతికి తెలియజేయుట అవసరము. కొందరు తెలియని వారు బరాహీనే అహ్మదియ్య పుస్తకపు ధర, మరికొంత వరకు చందాల రూపములో సుమారు మూడు వేల రూపాయలు వసూలు అయినవి.....కాని ఇంతవరకు పుస్తకము ప్రచురింపబడలేదని ప్రచారము చేయుచు నాపై నిందారోపణ మోపుదురు. దీనికి సమాధానముగా వారికి స్పష్టపరచునదేమనగా జనులతో ముట్టినది కేవలము మూడు వేలే గాక సుమారు పదివేలుండ వచ్చును. ఇది గ్రంథ ధరగాని గ్రంధము కొరకుగాని

గాక కొందరు ప్రార్థనా, ఆశీర్వాదములు కోరువారు కానుకల రూపములో ముట్టజెప్పినవి కొన్నైతే కొందరు స్నేహితులు కేవలము ప్రేమానుబంధముతో అర్పించినవి గలవు. కనుక ఆ మొత్తమంత యు ఈ కర్మాగారపు కార్యక్రమములలో అప్పుడప్పుడు ఖర్చైనది ఎందుకనగా గ్రంథ రచనను అల్లాహ్ స్వయముగా ఆలస్యమొనర్చి యుండెను. ఇందువలన అల్లాహ్ కోరికపై స్థిరపరచబడిన ఇతర ప్రముఖ శాఖలతో ఏమియును మిగల లేదు. గ్రంథ ప్రచురణలో ఆలస్యమెందుకుండెననగా ఈ కాలము నందు కొన్ని సంగతులు, సత్యములు గ్రంథకర్తపై సంపూర్ణముగా వ్యక్తమై వ్యతిరేకుల కోపమంతయు బయట పడవలసియుండెను. ఇపుడు అల్లాహ్ మిగిలిన రచనలను పూర్తి చేయుటకు సంకల్పించినపుడు అతడు నన్ను వ్రాయుటకు పురిగొల్పెను. కనుక ఇపుడు రచనలను పూర్తి చేయుట తప్పని సరైనది. బరాహిన్ అధిక భాగము ప్రచురణ యోగ్యమైయున్నది. అది సిద్ధమైనచో కొనువారికి, కేవలము అల్లాహ్ పేర ఉచితముగా మొదటి భాగము ఇచ్చిన వారందరికి ఇవ్వవచ్చును. ఇటులనే ఇతర సంచికలనగా అష్అతుల్ ఖుర్ఆన్, సిరాజే మునీర్, తజ్దీదె దీన్, అర్బయిన్ ఫీ అలామాతిల్ ముఖ్రబీన్ మరియు పవిత్ర ఖుర్ఆన్ ఒక వివరణ (తఫ్సీర్) కూడ వ్రాయవలెనని ఉద్దేశము గలదు. క్రైస్తవ మొదలగు అసత్య ధర్మముల అనంగీకారము, వారి పత్రికల ఎదురుగా ఒక మాస పత్రిక వెలుబడవలెనని హృదయములో ఉత్సాహము గలదు. ఈ మొత్తము కార్యములు ఎడతెగక కొనసాగించుటకు కేవలము మూల ధనము, ఆర్థిక సహాయము తప్ప మరే ఆటంకము లేదు. మనకివి లభ్యమై, ఒక ముద్రణాలయము మనదై, ఒక లేఖకుడు శాశ్వతముగా మా వద్ద యుండి, ఈ సర్వ వ్యయములు మనకు లభించి, అనగా

కాగిత, ప్రచురణ, లేఖకుని వేతనమునకు అగు ఖర్చులు అప్పుడప్పుడు లభ్యమైనచో ఈ పంచశాఖలలో నుండి ఈ ఒక్క శాఖ పూర్తిగా అభివృద్ధి చెందు అధిక ఏర్పాట్లు పూర్తగును.

ఓ భారతదేశమా! నీలో ఈ ఒక్క శాఖ ఖర్చులను భరించగల ధైర్యవంతుడైన ఏ ఒక ధనికుడు లేడా! స్తోమతగల ఐదుగురు విశ్వాసులు ఈ సమయమును సరిగ్గా గుర్తెరిగినచో ఈ **ఐదు శాఖల** బాధ్యత స్వీకరించి నిర్వహించవచ్చును. ఓ ప్రభువు, ఓ అల్లాహ్ నీవు స్వయముగా వారి హృదయములను మేల్కొపుము. ఇస్లాంలో ఇట్టి దారిద్ర్యము దాపురించలేదు. సంకుచిత స్వభావము గలదు. బీదత్వము లేదు. స్తోమత లేనివారు కూడ ఆర్థిక శక్తి ప్రకారము ధృఢ సంకల్పముతో నెలనెల ఎంతో కొంత ఈ కర్మాగారమునకు సహకరించవలెను. అలసత్వము, అశ్రద్ధ, అనుమానముతో ఎప్పుడూ ధర్మమునకు లాభము చేకూరదు. అనుమానము పాడు చేయు ఇండ్ల, మనస్పర్ధలు సృష్టించు హృదయములది. సందేశహరుల సమయమును పొందినవారు ధర్మ ప్రచురణ కొరకు ఎట్టి ప్రబల ప్రయత్నములు చేసిరో చూడుము. ఉదాహరణకు ఒక ధనికుడు ధర్మ మార్గములో తన ప్రియమైన సొత్తంతయు ఒసంగెను. ఇటులనే ఒక బిచ్చగాడు తనకు ఇష్టమైన ముక్కలతో నిండిన జోలెను సమర్పించెను. అల్లాహ్ వైపు నుండి విజయ సమయము వచ్చునంత వరకు ఇటులనే చేసిరి. ముస్లిం అగుట సులభము కాదు. విశ్వాస పాత్రుడను బిరుదు పొందుట సులభము కాదు. కనుక ఓ జనులారా! మీలో విశ్వాస పాత్రులకు ఒసంగబడు సరళత్వ ఆత్మ యున్నచో నా ఆహ్వానమును అశ్రద్ధతో చూడకుము. అల్లాహ్ మిమ్మలను ఆకాశము నుండి మీరి సందేశము విని ఏమి సమాధానమిత్తురోనని చూచుచున్నాడు. పుణ్యమార్జించుటకు

ప్రయత్నించుడు.

ఓ ముస్లిములారా! మీరు ధైర్యసాహసాలు గల విశ్వాస పాత్రుల అవశేషములు, పుణ్యాత్ముల సంతానములు, నిరాకరించుట లో, అనుమానపడుటలో తొందర చేయకుడు. మీ ఇరు ప్రక్కల వ్యాపించు అపాయకర అంటు వ్యాధితో భయపడుము. అసంఖ్యాక జనులు దీని వలలో పడిపోయిరి. ఇస్లాం ధర్మమును రూపుమాపుటకు ఎంత బల ప్రయోగముతో ప్రయత్నించబడుచున్నదో మీరు చూచుచున్నారుగదా! మరి మీరు కూడ ప్రయత్నించుట మీ హక్కు గాదా! మానవ ప్రయత్నములతో నాశనమగుటకు ఇస్లాం మానవ కృత్యము గాదు. కాని దీనిని రూపుమాపుటకు పూనుకొనిన వారిపై విచారము! తన స్త్రీల, తమ పిల్లల, తమ విలాసాల కొరకైతే వారి వద్ద యున్నవి కాని ఇస్లాం భాగము వారి వద్దలేని వారిపై కూడ విచారము! సోమరిపోతులారా! విచారము. మీరు స్వయాన ఇస్లాం సందేశమును ప్రకటించుట, ధర్మ కాంతులను ప్రదర్శించుటకు శక్తివంతులు కారు కాని ఇస్లాం కాంతులను వెదజల్లుటకు వచ్చిన అల్లాహ్ స్థాపించిన కర్మాగారమును కూడ కృతజ్ఞతా భావముతో స్వీకరించ లేరా! ఈ రోజులలో ఇస్లాం ఒక పెట్టెలో మూయబడిన దీపము వలెనున్నది. లేదా చెత్తాచదారముతో మూయబడిన తీయని నీటి చెలిమ వలే నున్నది. ఫలితముగా ఇస్లాం క్షీణ దశలో నున్నది. దాని అందమైన రూపము కానరాదు. దాని సౌందర్య రూపము గోచరించదు. హృదయాలను ఆకర్షించు దాని రూపమును చూపించుటకు ముస్లింలు శాయశక్తుల ప్రయత్నించుట వారి కర్తవ్యముగా నుండెను. కాని వారిట్లు చేయ లేదు. వారు మిక్కిలి అజ్ఞానముతో పూర్వపు రచనలు సరిపోవును పొరపాటులో చిక్కుకొని యున్నారు. నవీన పీడనములను దూరము చేయుటకు కొంగ్రొత్త

పద్ధతులు బయల్పడునని, నివారించుటకు కూడ నవీన పద్ధతులు అవసరమని వారెరుగురు. అంతేగాక అంధకారము వ్యాపించి నప్పుడు సందేశహరులు, ప్రవక్తలు, సంస్కర్తలు వచ్చు చున్నప్పుడు పూర్వపు గ్రంధములు లేకున్నాయా? కనుక సోదరులారా! అంధకారము అలుముకున్నపుడు ప్రకాశము ఆకాశము నుండి దిగుట తప్పని సరిగదా! అల్లాహ్ అల్–ఖద్ర్ అధ్యాయములో ఇట్లు నుడివినదే గాక విశ్వాసులకు శుభవార్త నందించినది నేను ఈ వ్యాసము నందే వివరించి యున్నాను. అదేమనగా అతని వచనము, అతని సందేశహరుడు లైలతుల్ ఖద్ర్‌లో ఆకాశము నుండి దింపబడెను. అల్లాహ్ వైపు నుండి వచ్చు ప్రతి ఒక్క సంస్కర్త, కొంత ధనమును ప్రవేశ పెట్టువాడు లైలతుల్ ఖద్ర్‌లోనే దిగును. లైలతుల్ ఖద్ర్ అనగానేమి మీరు గుర్తెరుగుదురా ? అంధకారము హద్దులు మీరి దౌర్జన్యము ప్రబలిన కాలము లైలతుల్ ఖద్ర్ అనబడును. అందువలన ఆ కాలము సహజముగా ఈ అంధకారమును రూపు మాపుటకు ఒక కాంతి అవతరించవలెనని కోరును. ఆ కాలపు నామము రూపకాలంకారము గా లైలతుల్ ఖదర్ పెట్టబడినది. వాస్తవమునకిది రాత్రికాదు. ఇదొక కాలము, అంధకార రాత్రిని పోలియున్నది. సందేశహరుని మరణము లేదా అతని ఆధ్యాత్మిక ప్రతనిధి మరణము తరువాత మానవ వయస్సు కాలమును అంతమొనర్చు, మానవ ఇంద్రియముల వీడ్కోలు వార్తనిచ్చు వెయ్యి మాసములు గడిచి నప్పుడు ఈ రాత్రి తన స్వరూపము చూపుట మొదలిడును. అప్పుడు ఆకాశ చర్యతో ఒకడు గాని అనేకులు గాని సంస్కర్తలు గుప్తముగా పుట్టుట జరుగును. నూతన శతాబ్దపు అంతములో ప్రత్యక్షమగుటకు లోలోపల సిద్ధమగుచుందురు. ఈ విధముగనే శక్తిమంతుడైన అల్లాహ్ ఇట్లు

నుడువును. لَيْلَةُ الْقَدْرِ خَيْرٌ مِّنْ أَلْفِ شَهْرٍ (అల్ ఖద్ర్– 97:4) (అనగా ఇది వైభవోపేతమైన అదృష్టములు గల రాత్రి వెయ్యి మాసముల కంటే ఉత్తమమైనది.) అనగా ఈ లైలతుల్ ఖద్ర్ కాంతిని చూచువాడు, కాలపు సంస్కర్త సహవాసమును పొందువాడు ఈ కాంతివంతమైన సమయమును పొందని ఎనుబది (80) సంవత్సరముల ముదసలి కంటే ఉత్తముడు. అ సమయమును ఒక్క ఘడియ కూడ పొందినచో ఈ ఒక్క ఘడియ ముందు గడిచిన వెయ్యి మాసముల కంటే ఉత్తమము. ఎందుకు ఉత్తమము? ఎందుకనగా ఈ లైలతుల్ ఖద్ర్‌లో అల్లాహ్ దేవదూతలు, పవిత్రాత్మ ఈ సంస్కర్త వెంబడి శక్తిమంతుడైన ప్రభువు ఆజ్ఞతో ఆకాశము నుండి దిగుదురు. నిష్కారణముగా గాక సంసిద్ధమైన హృదయములో దిగి శాంతి మార్గములు తెరుచుటకు దిగుదురు. కనుక వారు మార్గములన్నియు తెరుచుటకు, ముసుగులన్నియు తొలగించుటలో నిమగ్నమగుదురు. దౌర్జన్యము, అశ్రద్ధ దూరమై మార్గదర్శనపు ఉదయము ప్రత్యక్షమగునంత వరకు నిమగ్నమై యుందురు.

ఓ ముస్లింలారా! ఈ సూక్తులను ఇపుడు శ్రద్ధగా చదువుము. అవసరమున్న సమయమున సంస్కర్తను ప్రపంచమునకు పంపు కాలమును అల్లాహ్ ప్రశంసించునో చూడుడు. ఇట్టి కాలమును మీరు గౌరవించరా? అల్లాహ్ ఆదేశములను మీరు పరిహాస దృష్టితో చూచెదరా?

కనుక ఓ ఇస్లాం భాగ్యవంతులారా! చూడుము! అల్లాహ్ వైపు నుండి యున్న ఈ సంస్కరణ కర్మాగారమున మీరు సంపూర్ణ హృదయమును చాలా శ్రద్ధ, వినయముతో సహాయ సహకారము లందించవలెను. దీని పార్శ్యములన్నిటిని గౌరవించి తొందరలో నిజమైన సేవలందించవలెను. ఎవడేని తన స్తోమత ప్రకారము

ఎంతో కొంత ప్రతి నెల ఇవ్వదలచినచో దానిని యదార్థ హక్కు అని, తప్పక ఇవ్వ వలసినదని భావించి స్వయముగా నెల నెల శ్రద్ధతో చెల్లించవలెను. ఈ కర్తవ్యమును అల్లాహ్‌కు కానుకగా నిర్ణయించి దీని చెల్లింపులో ఎట్టి అలసత్వముగాని అశ్రద్ధగాని చూపరాదు. ఎవడేని సహాయార్థము ఒకేసారి చెల్లించ గోరినచో చెల్లించ వచ్చును. ఈ కర్తవ్యమును కేవలము అల్లాహ్‌కు కానుక నిర్ణయించి దాని చెల్లింపులో వాగ్దాన భంగముగాని సోమరితనము గాని తగదు. ఎవడేని సహాయార్థము ఒకేసారి ఇవ్వదలినచో అటులనే చెల్లించవలెను. కాని ముఖ్య ఉద్దేశమేమనగా ధర్మశ్రేయోభిలాషులు తన ధనము, స్తోమతను బట్టి సునాయసము గా నెలసరి చెల్లించుటను తన బాధ్యతగా భావించి దైవికముగా ఏదేని అడ్డువచ్చినను సులభముగా చెల్లించవలెనని జ్ఞప్తియందుంచు కొనుము. ఇట్లు జరిగినచో ఈ పద్ధతి ఏ ఆటంకము లేక నడుచు నమ్మకము గలదు. శక్తిమంతుడైన అల్లాహ్ అనుగ్రహముతో ఈ పద్ధతి సారాంశము తెలిసిన వారు ఈ నెలసరి చందా తప్ప తన ధైర్యము, స్తోమత ప్రకారము ఒకే సారి కూడ సహాయము చేయవచ్చును.

ఓనా సంబంధీకులారా! నా ప్రియులారా! నా వృక్షపు పచ్చని కొమ్మలారా! అల్లాహ్ అనుగ్రహముతో మీరు నా వాగ్దాన పరంపరలో చేరియున్నారు. తన జీవితము, తన సౌఖ్యము, తన ధనమును ఈ మార్గములో త్యాగము చేయుచున్నారు. నేనేమి ఆదేశించినను మీరు స్వీకరించుట మీ స్తోమత శక్తి యున్నంత వరకు మీరు వెనుకాడరని, తన భాగ్యమని భావింతురని నాకు తెలుసు. కాని ఈ సేవ కొరకు నా నోట నిర్ణయించి కర్తవ్యముగా చేయలేను. ఎందుకనగా మీ సేవలు నేననినందున గాక తన సంతోషముతో నుండవలెను. నా

స్నేహితుడెవడు? నా బంధువు ఎవడు? నన్ను గుర్తెరిగిన వాడే. నన్ను ఎవడు గుర్తెరుగును? కేవలము నన్ను పంపబడినదని నన్ను నమ్మిన వాడే. పంపబడిన వారు స్వీకరించబడునట్లు నన్ను స్వీకరించును. జగత్తు నన్ను స్వీకరించలేదు. ఎందుకనగా నేను జగత్తులోని వాడను కాను. కాని ఎవరి స్వభావము, నైజమునకు పరలోకపు భాగమివ్వబడినదో వారు నన్ను స్వీకరింతురు, స్వీకరించెదరు. నన్ను విడిచిన వాడు నన్ను పంపిన వాడిని విడుచును. నాతో చేరినవాడు, ఎవడివైపు నుండి నేను వచ్చినానో అతనితో చేరును. నా చేతిలో ఒక దీపమున్నది, నా వద్దకు వచ్చిన వాడు తప్పక ఆ ప్రకాశము నుండి భాగము పొందును. కాని అనుమానము, భ్రమతో దూరమగువాడు అంధకారములో వేయబడును. ఈ కాలపు ధృఢమైన కోటను నేను. నాలో చేరినవాడు దొంగల, దోపిడి దొంగల, మృగముల నుండి తన ప్రాణ రక్షణ పొందును. కాని ఎవడైతే నా గోడల నుండి దూరముగా నుండ గోరు వాని ప్రతి వైపు మృత్యు దర్శనమిచ్చును. అతని శవము కూడ భద్రముగా నుండదు. నాతో చేరువాడెవడు? చెడును విడిచి పుణ్యమును అవలంభించు వాడు, కుటిలత్వమును విడిచి సరళత్వమునవ లంభించి, దయ్యపు బానిసత్వము నుండి స్వతంత్రుడైన వాడే, అల్లాహ్‌కు ఒక విధేయునిగా మారిపోవును. ఇట్లు చేయు ప్రతివాడు నాలోని వాడు. నేను అతనిలో నుందును. కాని అల్లాహ్ ఎవడినైతే పరిశుభ్ర నైజములో పడవేయునో అతడే ఇట్లు చేయును. అతడు అతని నైజపు నరకములో కాలిడినపుడు అది దానిలో ఎప్పుడు అగ్ని లేనట్లు చల్లగా అయిపోవును. అప్పుడు అతడు అల్లాహ్ ఆత్మ అతనిలో నివాసమేర్పరచునంత వరకు వృద్ధి చెందును. అపుడు ఒక ప్రత్యేక బ్రహ్మ తేజముతో ప్రపంచ పోషకుడు

అతని హృదయములో చేరును. అపుడు అతని పురాతన మానవత్వము మాయమై ఒక నూతన పరిశుభ్రమైన మానవత్వము అతనికి నొసంగబడెను. అల్లాహ్ కూడ ఒక క్రొత్త అల్లాహ్ అయి నూతన ప్రత్యేకముగా అతనితో సంబంధమేర్పరచుకొనును. స్వర్గ జీవిత ఉపకరణములన్నియు ఈ లోకమునందే అతనికి లభ్యమగును.

అల్లాహ్ దయానుగ్రహము నన్ను ఒంటరిగా వీడలేదు. ఈ విషయమును ఇక్కడ ప్రస్తావించి కృతజ్ఞతలు తెలుపక నేనుండ లేను. నాతో సోదరభావ సంబంధమేర్పర కోరువారు, అల్లాహ్‌చే స్థాపించబడిన ఈ పరంపరలో చేరువారు ప్రేమ, అనురాగములో ఒక ఆశ్చర్యకరమైన వైఖరి కలిగియున్నారు. ఇట్లు జరుగుట నా ప్రయత్నముతో గాక అల్లాహ్ తమ ప్రత్యేక అనుగ్రహము, మేలుతో సత్యముతో కూడిన ఈ ఆత్మలను నాకు నొసంగెను. అందరికంటే ముందు నేను నా ఆధ్యాత్మిక సోదరుని చర్చ చేయుటకు హృదయము నందు ఉత్సాహము పొందెదను. వారి నామము వారి నిర్మలమైన కాంతివలే **నూరుద్దీన్** గలదు. వారు తమ పవిత్ర ధనముతో ఇస్లాం సందేశ ప్రచురణలో చేయుచున్న కొన్ని ధర్మ సేవలను ఆశతో చూచి ఆ సేవలు నాతో కూడ చేయబడినచో ఎంత బాగుండునని భావింతును. వారి హృదయము నందు ధర్మ సహాయార్థము నిండిన ఉత్సాహ తలంపుతో అల్లాహ్ శక్తి కనుల ముందు కదలసాగును. అతడెట్లు తన దాసులను తనవైపు ఆకర్షింప జేయునను భావము పుట్టును. వారు వారికి లభించినదంతయు మొత్తము ధనము, సర్వబలము, అన్ని మార్గములతో ప్రతి సమయము అల్లాహ్, ప్రవక్త విధేయత కొరకు సంసిద్ధులై నిలిచియున్నారు. వారు నా మార్గములో ధనరాశులే గాక తన ప్రాణము, గౌరవ మర్యాదలు కూడ

లెక్కచేయరని నా అనుభవము. నేను అనుమతించినచో వారీ మార్గము నందు సర్వము త్యాగము చేసి తన ఆధ్యాత్మిక సహవాసము వలే శారీరక సహవాసము, ప్రతిక్షణము తోడుగా నుండు కార్యమును నెరవేర్చువారు. నా ప్రియమైన సోదరులు జమ్ము రాష్ట్ర వైద్యులైన **మౌల్వీ నూరుద్దీన్ భేర్వీ** ప్రేమ, అనురాగము లో ఏ స్థాయిని పొందిరో తెలుపుటకు వారి కొన్ని ఉత్తరముల కొన్ని పంక్తులు ఇచట ప్రవేశ పెట్టెదను. అవి ఇట్లు గలవు.

**"(మౌలానా) విద్వాంసులు, (ముర్షిదినా) మతాచార్యులు, (ఇమామునా) పురోహితులు. అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబరకాతుహు – ఆలీ జనాబ్ – సదా మీ సమక్షములో నుండి ఏ భావము కొరకు సంస్కర్తగా చేయబడిన కాలపు ఇమామ్‌తో ఆ భావములు పొందవలెనని నా ప్రార్థనా! అనుమతించినచో నేను ఉద్యోగము విడిచి రాత్రింబవళ్ళు మీ సేవలో పడియుందును. లేదా ఆజ్ఞాపించినచో ఈ సంబంధమును వీడి జగత్తులో భ్రమించి సత్య ధర్మము వైపు ఆహ్వానించుచు ప్రాణము వదిలెదను. మీ మార్గములో ప్రాణాలర్పింతును. నా సర్వము నాది కాదు మీదే. గౌరవ మతాచార్యులు నా ఆస్తిపాస్తులు, ధనమంతయు ధర్మ ప్రచారములో ఖర్చైనచో నా కోరిక తీరునని యదార్థముగా విన్నవించుచున్నాను. బరాహీన్ ప్రచురణ ఆలస్యమైనందులకు కొన్న వారు కలత చెందియున్నచో వారు చెల్లించిన మొత్తము తిరిగి చెల్లించి అధమ సేవలనందించు అనుమతి నొసంగినచో నాకు శుభములు కలుగునని ఈ తుచ్ఛుడు విన్నవించుకొను చున్నాడు. బరాహీన్ ప్రచురణ మొత్తము ఖర్చు నాకు ఓసంగమని దాని ధర రూపములో వచ్చిన ధనము మీ అవసరలాకు ఖర్చవ వలెనని నా విన్నపము. నాకు మీతో సంబంధము ఫారూఖీ సంబంధము.**

**సర్వము ఈ మార్గము నందు త్యాగము చేయుటకు సిద్ధముగా నున్నాను. నా మృత్యువు సత్యవంతుల మృత్యువు గావలెనని ప్రార్థించుము.**"

ప్రశంసించదగిన మౌల్వీ గారి సత్యము, ధైర్యము, వారి సహానుభూతి, ప్రాణ త్యాగము వారి సంభాషణతో స్పష్టమైనట్లు వారి స్థితి నుండి వారి సన్మిత్ర సేవల నుండి అధికముగా స్పష్టమగుచున్నది. వారు ప్రేమ, అన్యోన్నపు సంపూర్ణ ఉత్సాహము తో సర్వము అంతేగాక తమ సంతానపు జీవనాధారమైన వస్తువులు కూడ ఈ మార్గము నందు త్యాగము చేయుటకు కోరెదరు. ప్రేమ, ఉత్సాహ హృదయముతో కూడిన వారి ఆత్మ వారి శక్తికి మించి ముందుకు సాగడానికి బోధించుచున్నది. వారు ప్రతిక్షణము సేవలో నిమగ్నమై యున్నారు. ❁ మోయలేనంత భారము మొత్తం ప్రాణాలర్పించు వానిపై వేయుట గొప్ప క్రౌర్యము. నిస్సందేహము గా మౌల్వీగారు ఈ సేవను పూర్తి చేయుటకు మొత్తము ఆస్తిని వదులుకొనుటకు సిద్ధమై అయ్యూబ్ సందేశ హరుని వలే "నేను

---

❁ మౌల్వీగారు ధర్మ శాస్త్రము, హదీస్, పవిత్ర ఖుర్ఆన్ వివరణ విద్యలతో ఉత్తమోత్తమ స్థాయిలోనున్నారు. తత్వజ్ఞానము, ప్రకృతి సంబంధమైన పురాతన, నవీన విషయములను మంచిగా ఎరుగుదురు. వైద్యములో ఒక ప్రావీణ్యము గల వైద్యులు. ఈజిప్టు, అరబ్, సిరియా, ఐరోపా దేశాల నుండి ప్రతి కళకు సంబంధించిన గ్రంథములు తెప్పించి ఒక అమూల్య గ్రంథాలయము నేర్పరచియున్నారు. ఇతర విద్యలలో నిపుణులైనట్లు ధర్మ సంబంధమైన చర్చలలో కూడ విశాల దృష్టి గలవారు. విలువగల గ్రంథముల రచయిత కూడ. ప్రస్తుతము "తస్‌దీఖ్ బరాహీనే అహ్మదియ్యా" అను గ్రంథమును కూడ వీరే రచించిరి. పరిశోధన స్వభావము గల ప్రతివాని దృష్టిలో అది ఆణిముత్యము కంటే అధిక వెల గలది. ***సమాప్తం.***

ఒంటరిగా వచ్చితిని, ఒంటరిగా పోయెదను" అనుటకు అంగీకరింతురు. కాని ఈ కర్తవ్యము మొత్తము జాతి బాధ్యత. అల్లాహ్ అతని దాసుని మధ్య యుండవలసిన విశ్వాస, సున్నితమైన సంబంధమును బలవంతము గా యత్నించు ఈ అపాయకరమైన, ఉపద్రవములకే కేంద్రమైన ఈ కాలము నందు అందరి కర్తవ్యమేమనగా తమ తమ శుభమైన అంతమునకు చింతించ వలెను. మోక్షమునకు ఆధారమైన పుణ్య కార్యము తమకు ప్రియమైన ఆస్తిపాస్తులను బలిచ్చి, ప్రియమైన సమయములను సేవలలో వినియోగించి పొందుము. అల్లాహ్ ఇట్లు నుడివిన మార్పులేని స్థిరమైన శాసనముతో భయపడుము. అల్లాహ్ ఇట్లు నుడువును. لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ (ఆలె ఇమ్రాన్-3:93) అనగా మొక్షము వరకు గొనుపోవు నిజమైన పుణ్యమును అల్లాహ్ మార్గము నందు మీరు ప్రేమించు ధనము ఆస్తి పాస్తులు ఖర్చు చేయనంతవరకు మీరెన్నటికి పొందలేరు.

ఇచట మరికొందరు ఆప్తమిత్రుల చర్చ కూడ చేయుట దలచితిని. వారు ఈ అల్లాహ్‌తో స్థాపించబడిన పరంపరలో చేరి నాతో అత్యధిక ఉత్సాహముతో ప్రేమగానుందురు. అందరిలో ఒకరు నా సోదరులు **షేక్ ముహమ్మద్ హుస్సేన్ మురాదాబాది.** ఇపుడు వారు మురాదాబాద్ నుండి ఖాదియాన్‌లో వచ్చి ఈ వ్యాసమును కేవలము అల్లాహ్ కొరకు వ్రాయుచున్నారు. వీరి హృదయము అద్దము వలే నాకు కానవచ్చును. కేవలం అల్లాహ్ కొరకు అధిక చెలిమి ప్రేమ నాతో వారికి గలదు. వారి హృదయము అల్లాహ్ ప్రేమతో నిండి యున్నది. వారు విచత్రమైన ప్రకృతి గల వారు నేను వారిని మురాదాబాద్ కొరకు ఒక ప్రకాశించు దీపముగా భావింతును. వారిలో నున్న నిర్మలత్వము, ప్రేమ ఒకానొక నాడు

ఇతరులలో కూడ చోటు చేసు కొనునని నా నమ్మకము. శేఖ్ గారు అల్ప ధనికులు కాని హృదయ ఉదారులు, సంపూర్ణ విశ్వాసులు, ఈ విధేయుని సేవలో ప్రతి సమయములో నిమగ్నమై యుంటారు. ప్రేమతో నిండిన నమ్మకము వారి అణువణువులో వ్యాపించి యున్నది.

మరొకరు నా సోదరులు **హకీం ఫజల్‌దీన్ గారు భేర్వీ** గలరు. వారు నాతో ఎంత ప్రేమ, అన్యోన్యము, నిర్మలమైన భక్తి, గాఢమైన సంబంధము కలిగియున్నారో నేను వివరించలేను. వారు నిజమైన శ్రేయోభిలాషులు, హృదయ పూర్వక సహానుభూతి గలవారు. సత్యమెరుగు పురుషులు. ఈ కరపత్రము వ్రాయుటకు అల్లాహ్ తమ ప్రత్యేక దివ్యబోధలతో నాకు పురిగొల్పిన తర్వాత అనేక మందితో ఈ కరపత్రము వ్రాయుటపై ప్రస్తావించితిని. ఎవరు నాతో సమ్మతించలేదు. కాని ఈ ప్రియమైన నా స్నేహితుడు నేను ప్రస్తావించక ముందే తమ వైపు నుండి ఈ కరపత్ర ఖర్చులకు వంద రూపాయలు సహాయమిచ్చి ఈ కరపత్రము వ్రాయుటకు నన్ను ప్రేరేపించిరి. వారి సంకల్పమును అల్లాహ్ బలపరిచెను. నేను వారి ఇంగిత జ్ఞానముతో చకితుడనైతిని. వారు సదా తెరమరుగున నుండి సేవ చేయు చుందురు అనేక వందల రూపాయలు గుప్తముగా కేవలం దైవ ప్రీతిని కాంక్షిస్తు అల్లాహ్ మార్గమునందిచ్చి యున్నారు. అల్లాహ్ వారికి ప్రతిఫలము ఇచ్చుగాక.

వీరందరిలో ఒక నా ప్రియమైన సోదరులు తన ఎడబాటుతో మా హృదయమును గాయపరచిన వారు కీర్తి శేషులు **మిర్జా అజీం బేగ్** గారు. వారు పటియాల ప్రాంతపు సామానా నాయకులు. వీరు రెండవ రబీవుల్ అవ్వల్ 1308 హిజ్రి నాడు పరమపదించిరి.

اِنَّالِلّٰہِ وَاِنَّااِلَیْہِ رَاجِعُوْنَ۔ اَلْعَیْنُ تَدْمَعُ وَالْقَلْبُ یَحْزُنُ وَاِنَّابِفِرَاقِہٖ لَمَحْزُوْنُوْن

(అనగా మేము అల్లాహ్ వారలమే. అతని వైపునకే తిరిగి పోయెదము. కండ్లు కన్నీరు కారుస్తున్నవి, మనసు బాధ పడుతుంది, మేము వారి వీడ్కోలు వలన చింతిస్తున్నాము.)

కీర్తి శేషులు మిర్జాగారు కేవలము అల్లాహ్ ఆనందము కొరకు నాతో ప్రేమగా నుండి ఎంత నాలో లీనమై యుండిరో ఆ స్థాయిని వివరించుటకు పదములు లభించవు. సమయము లేని సమయములో వారి ఎడబాటుతో నాకు కలిగిన విపరీత దుఃఖమును నా గడిచిన కాలము నందు దీని దృష్టాంతమును నేను చూచినది చాలా అల్పము. వారు మా మార్గదర్శకులు, చూచుచుండగా మాతో విడిపోయిరి. మేము బ్రతికినంత కాలము వారి సహవాస దుఃఖమును మరువలేము.

دردیست دردلم کہ گراز پیش آب چشم    بردارم آستین برود تا بدامنم

(అనగా దూరముగా వున్నందున బాధతో నా హృదయములో ఎంత దుఃఖము వున్నదనగా నేను చొక్కా తొలగించినచో కన్నీటితో నా యద తడిసిపోవును)

వారి ఎడబాటు జ్ఞాపకముతో హృదయములో కాంతి హీనత, ఎదలో దుఃఖముతో కన్నులతో కన్నీరు ప్రవహించును. వారి అస్తిత్వమంతయు ప్రేమతో నిండియుండెను. కీ॥శే॥ మిర్జా గారు ప్రేమతో కూడిన ఆవేశములను బహిర్గతమొనర్చుటలో గొప్ప ధైర్యవంతులు. వారు తమ మొత్తము జీవితము ఈ మార్గములోనే అంకితము చేసియుండిరి. వారికి మరో స్వప్నము కూడ వచ్చేదని నాకు నమ్మకము లేదు. మిర్జా గారు ధనికులే గాని సదా చేయుచుండిన ధర్మ సంబంధమైన సేవలయందు ఆస్తిపాస్తులు, ధనము ధూళి కంటే ఎక్కువ విలువలేనిదై యుండెను. పరిజ్ఞాన

రహస్యములు గ్రహించుటలో పెద్ద నేర్పు కలిగి యుండిరి. ఈ విధేయుని గురించి ప్రేమ పూరిత నమ్మకము వారికి యుండినది. అల్లాహ్ వైపు నుండి ఒక మహిమగా నుండెను. వారిని చూచినచో మనస్సు పువ్వులు, ఫలములతో నిండిన ఒక తోటను చూచి సంతోషపడినట్లు అయ్యేది. వారు చూచుటకు తమ వారుసులను, తమ పిన్న వయస్సు పిల్లలను చాలా అశక్తత, బీదత్వములో విడిచి పోయిరి. ఓ శక్తిమంతుడైన అల్లాహ్ నీవు వారి పోషణ బాధ్యతలను స్వీకరించుము. నాతో ప్రేమగా నుండు వారి హృదయములను తమ అద్వితీయ సోదరుని వారుసుల కొరకు కనికరించునట్లు చేయుము.

اے خدا اے چارہ سازِ ہر دل اندوہگیں　　　اے پناہ عاجزان آمرز گارِ مُذنبین
از کرم آں بندۂ خودرا بہ بخشش ہا نواز　　　ایں جُدا افتادگاں را ازترحم ہا بہ بین

(అనగా (1) ఓ అల్లాహ్! నీవే ప్రతి దుఃఖిత మనసుకు ఉపశమనం కలిగించెదవు. ఓ బలహీనులకు ఆశ్రయమిచ్చువాడా! పాపిష్టులను క్షమించువాడా!
(2) కరుణించి తన ఈ దాసుణ్ణి కూడ క్షమించుము. విడిగా వుంటున్న వారిని సైతం కనికరించుము.)

ఇచట ఉదాహరణగా కొంతమంది మిత్రుల చర్చ చేసితిని. మరికొందరు నా ఇతర మిత్రులు కూడ ఇదే గుణములు, మహాత్యము గలవారున్నారు. వీరి చర్చ సవిస్తారముగా ఒక పత్రికలో చేయుదును. వ్యాసము పొడుగాటి అగుచున్నది. కనుక చాలింతును.

ఇచట ఈ విషయమును కూడ తెలుపుట సమంజసమను కుంటాను. అదేమనగా నా బైఅత్ ప్రతిజ్ఞ పరంపరలో చేరిన వారందరి వారిని గూర్చి ఒక మంచి అభిప్రాయము వెలుబుచ్చలేను.

ఎందుకనగా వారు ఇంకను ఆ యోగ్యత గడించలేదు. అంతేగాక కొందరు ఎండిన కొమ్మల వలే అగు పడుదురు. వారిని నా ధర్మకర్తయగు ప్రభువు నాతో నరికి మండు కట్టెలలో పడవేయును. వారిలో కొందరిలో సానుభూతి నిర్మలత్వము కూడ యుండెను. కాని ఇపుడు వారిని కఠినమైన మలబద్ధకము ఆక్రమించినది. అన్యోన్యపు చురుకుదనము, శిష్యరిక ప్రేమ కాంతులు మిగులలేదు. అంతేగాక బల్అమ్ వలె మోసములు మిగిలియున్నవి. జీర్ణమైన దంతములై నోటి నుండి తీసివేసి కాళ్ళ క్రింద పడవేసే కంటే ఏ పనికి రానివి. వారు అలసట పొంది దుర్దశలో నున్నారు. దుర్మార్గమైన జగత్తు తమ కపట వలలో వారిని బంధించినది. కనుక సమీపములోనే వారు నాతో దూరము చేయ (కోసివేయ) బడుదురు. అల్లాహ్ అనుగ్రహము అనుగ్రహించిన వాడికి తప్ప. అల్లాహ్ సదా కొరకు నాకు అప్పగించిన వారు కూడ చాలా మంది గలరు. వారు నా వృక్షపు కళకళలాడు కొమ్మలు. మరో సమయములో నేను ఇన్షాఅల్లాహ్ వారిని గూర్చి వ్రాసెదను.

సామర్థ్యము గలవారు కొందరి భ్రమను కూడ ఇచట దూరము చేయదలచితిని. వారు తమను పెద్ద దానశీలులని, ధర్మ మార్గములో అంకితమైనట్లు భావింతురు. కాని సమయానుకూలము గా తమ ధనములను వినియోగించుటకు పూర్తిగా వెనుకాడుదురు. వారిట్లందురు, ధర్మమును బలపరుచటకు అల్లాహ్ వైపు నుండి వచ్చిన అమోదకుని కాలము పొందినచో అతని సహాయార్థము ప్రాణములు అర్పించు వారము. కాని నలువైపులు కపటము, మోసము వ్యాపించి యున్నది. కాని ఓ జనులారా! ధర్మమును పునరుద్ధరించుటకు ఒక వ్యక్తి పంపబడెను. కాని మీరతనిని గుర్తించ లేదు. మీ మధ్య మాటలాడు వాడు అతడే. కాని మీ కనులపై

దట్టమైన తెరలు పడియున్నవి. మీ హృదయములు సత్యమును కోరునట్లైతే, అల్లాహ్ నాతో మాటలాడు నని ప్రకటించు వానిని పరిశీలించుట చాలా సులభము. అతని సన్నిధిలో చేరుము, అతని సహవాసములో రెండు మూడు వారములుండుము. అల్లాహ్ కోరినచో అతనిపై వర్షించు శుభములు, అతనిపై దిగు దైవవాణి కాంతులను మీరు స్వయాన మీ కనులతో చూడుము. అన్వేషించు వాడే పొందును. తలుపు తట్టువానికే తెరువబడును. మీరు కనులు మూసికొని చీకటి గదిలో దాక్కొని సూర్యుడు ఎక్కడా? అని ప్రశ్నించినచో మీ ఈ మొర వ్యర్థమైనది. ఓ అజ్ఞాని! తన గది తలుపులు తెరువుము, తన కనులపై నుండి తెరను లేపుము అప్పుడు నీకు సూర్యుడు కనబడడమే గాక తన కాంతితో నిన్ను ప్రకాశింప జేయును.

కొందరు సంఘములు స్థాపించుట, పాఠశాలలు తెరుచుటయే ధర్మము కొరకు చాలు అని అంటారు. కాని వారు ధర్మము అనగా ఏమిటో గుర్తెరుగరు. ఈ మా అస్తిత్వపు ఉద్దేశములేవి? ఈ ఉద్దేశములను ఏ మార్గములలో ఎట్లు పొందగలమో వారికి తెలియదు. కనుక వారు తెలుసుకొనునదేమనగా ఈ జీవితపు ముఖ్య ఉద్దేశము అల్లాహ్‌తో నిజమైన, నమ్మకమైన సంబంధము ఏర్పరచుకొనవలెను. ఫలితముగా అది గర్వముతో విడిపించి విముక్తి మోక్షపు చెలిమ వరకు గొనిపోవును. కనుక ఈ ధృఢమైన నమ్మకపు మార్గములు మానవ కల్పనలు, ఉపాయములతో ఎన్నటికి తెరచుకోవు, మానవుడు సృష్టించిన తత్వజ్ఞానము ఇచట ఏమియును లాభము కలిగించదు. ఇంతేగాదు అంధకార సమయమున అల్లాహ్ సదా ఈ ప్రకాశమును ఆకాశము నుండి తమ ప్రత్యేక దాసుల ద్వారా అవతరింప జేయును. ఆకాశము నుండి దిగిన వాడే

ఆకాశము వైపు గొని పోవును. అంధకార గుంటలో పడి అనుమానము, సందేహ పిడికిలిలో చిక్కుకొనిన, ఓ జనులారా! కేవలము నామము, ఆచారము గల ఇస్లాంపై గర్వ పడకుము. ప్రస్తుత అంజుమన్ల, ముద్రసాల ద్వారా తన నిజమైన సౌఖ్యము, తన వాస్తవ మేలు, తన అంతిమ విజయము లభించునని భావించకుము. మౌలికముగా ఇవి లాభించును ప్రగతి పథమునకు మొదటి మెట్లు అనబడును. కాని ముఖ్యోద్దేశముతో చాలా దూరము. బహుశాః ఈ ఉపాయముల తో యుక్తులు పుట్ట వచ్చును. లేదా జ్ఞాని ప్రవీణుని బిరుదు పొందవచ్చును. దీర్ఘ కాలము వరకు విద్యనభ్య సించిన తరువాత అసలు ఉద్దేశములు కొంత వరకు పొంద వచ్చును. కాని (ఒక పారసీక సామెత ప్రకారము 'ఇరాఖ్ నుండి ఔషధము తెచ్చేంత వరకు సర్పము కాటుకు గురైన వ్యక్తి మరణించును' అన్నట్లుంది. కనుక మేల్కొనుము, జాగురూకు లగుము. తట్టు తగుల వచ్చును. పరలోక విశ్వాసముల ఆధారము, కేంద్రము ఈ సంప్రదాయ విద్యభ్యాసముపై ఎన్నటికి ఉండనేరదని భావించుము. అనుమానములు, భ్రమల మలినమును దూరము చేసి అత్యాశ మంటను ఆర్పి, అల్లాహ్ నిజమైన ప్రేమ, వాస్తవ విధేయత వైపు ఆకర్షింపజేయు ఆకాశపు కాంతి దిగుట అవసరము. మీరు తన అంతరాత్మను ప్రశ్నించినచో ఒక క్షణములో ఆధ్యాత్మిక మార్పునకు కారణమగు సంతృప్తి, సత్యమైన నిమ్మళము మీకింత వరకు లభించలేదను సమాధానము వచ్చును. విచారము! ఆచార సంబంధమైన విషయముల, విద్యల ప్రచురణకు మీరు ఉత్సాహ పడుదురో ఇసుమంత కూడ ఆకాశము వైపు మీ దృష్టి లేదు. మీ జీవితము ధర్మముతో ఏ సంబంధము లేని కార్యములకు అంకితమైనది. సంబంధమున్నను అది ఒక అధమస్థాయి కంటే

చాలా వెనుకబడి యున్నది. మీలో ఆ అంతః కరణములు, ఆవశ్యకమైన సారాంశమును అందుకొను తెలివియున్నచో అసలు సారాంశము మీకు లభించునంతవరకు విశ్రాంతి పొందకుము. ఓ జనులారా! మీరు తమ నిజమైన అల్లాహ్, తమ వాస్తవ సృష్టికర్త, తమ యదార్థ దైవ గుర్తింపు, ప్రేమ, విధేయత కొరకు పుట్టించ బడినారు. కనుక మీ సృష్టికారణమైన ఈ అంశము సంపూర్ణముగా మీలో ప్రత్యక్షమగు నంత వరకు మీరు తన యదార్థ విముక్తితో చాలా దూరముగా నున్నారు. మీరు న్యాయమును పాటించినచో అల్లాహ్‌ను పూజించే బదులు, ప్రతి క్షణము జగత్తును పూజించు ఒక బలీయమైన మూర్తి మీ హృదయమును ఆక్రమించియున్నదని మీరే సాక్షమిత్తురు. దానికి మీరు ప్రతి క్షణము వేల సంఖ్యలో సాష్టాంగములు చేయుచున్నారు. మీ ప్రియమైన మొత్తము సమయము ప్రపంచ పనికి రాని విషయములలో మునిగినందు వలన మరోవైపు దృష్టి మళ్ళించుటకు మీకు సమయము లేదు. ఫలితముగా అంతమేమగునో మీకు గుర్తున్నదా? మీలో న్యాయమెక్కడ యున్నది? మీలో న్యాసమెక్కడా? పవిత్ర ఖుర్ఆన్ మిమ్ముల పిలుచు ఆ యదార్థత, దైవభీతి, నీతి నిజాయితి, విధేయత మీలో గలదా? సంవత్సరములు గడిచినను మీకు మన ఒక అల్లాహ్ యున్నాడని జ్ఞాపకము రాదు. అతని ఏ ఏ హక్కులు మీపై యున్నవో కూడ మీకు తెలియదు. నిజమునకు మీరు ఆ యదార్థమైన అల్లాహ్‌తో ఎట్టి సంబంధమే ఏర్పరచుకోలేదు. అతని నామము కూడ పలుకుటకు మీకు దుర్భరమైనది. మీరిపుడు ఇట్లు ఎన్నిటికి కాదని తెలివితో పోట్లాడెదరు. కాని అల్లాహ్ సృష్టి శాసనము మిమ్ముల లజ్జితులుగా చేయును. విశ్వాస పాత్రుల సంకేతములు మీలో లేవని అతడు మిమ్ముల హెచ్చరించును. మీరు మీ ప్రాపంచిక చింతలలో

ఆలోచనలలో గొప్పగా తన తెలివి తేటలు, గాంభీర్యము లను వ్యక్త పరిచెదరు. కాని మీ సామర్థ్యము, మీ సూక్ష్మబుద్ధి, మీ దూరదృష్టి కేవలము ప్రపంచ తీరముల వరకు అంతమగును. మీరు తన ఈ తెలివితో శాశ్వత నివాసము కొరకు మీ ఆత్మలను పుట్టించిన ఆ మరో లోకపు ఒక చిన్న మూల కూడ చూడలేరు. మీరు ప్రాపంచిక జీవితములో ఒకడు శాశ్వతముగా నున్న ఒక వస్తువును పొంది సంతృప్తి పడునట్లు మీరు సంతృప్తి పడియున్నారు. కాని సంతోషములు, యదార్థమైన తృప్తికి యోగ్యమైన ఆ మరో లోకము మీకు మొత్తము జీవితములో ఒకసారి కూడ జ్ఞప్తికి రాదు. ఒక గొప్ప ముఖ్యమైన అంశములో మీరు పూర్తిగా ఏమరచి, కనులు మూసి కూర్చొని యున్నారు. గడిచిన, విడువదగిన అంశముల మోహములో రాత్రింబవళ్ళు పరుగెత్తు చున్నారు. ఇది ఎంత దుర దృష్టమో! నిస్సందేహముగా మీ జీవితము, మీ మొత్తము కోరికలను అంతమొనర్చు సమయము మిమ్ముల దాపురించును. కాని ఇది తెలిసినప్పటికి తమ సమయమంతయు ప్రాపంచిక కార్యముల లో నాశనమొనర్చు చున్నారు. ఇది ఎంత దౌర్భాగ్యము, ప్రపంచ కోరికలు కూడ న్యాయబద్ధమైనవిగాక మొత్తము అధర్మ మార్గముల నగా అబద్ధము, మోసమేగాక అన్యాయ రక్త పాతమును కూడ మీరు ధర్మబద్ధముగా నిర్ణయించి యున్నారు. మీలో మొత్తము శిగ్గుమాలిన నేరములు వ్యాపించినను ఆకాశ కాంతిగాని ఆకాశ పరంపరగా మనకు అనవసరమని భావించడమే గాక దీనిని ద్వేషింతురు. అల్లాహ్ ఆకాశపు పరంపరను మీరు చాలా తేలికగా తీసు కొందురు అదిగాక దానిని చర్చించుటలో కూడ మీ నోట అసహ్యకరమైన పదములు చాలా గర్వముతో వెలువడి నిందించుచుండును. ఈ పరంపర అల్లాహ్ వైపు నుండి యున్నదని

మాకు ఎట్లు నమ్మకము కలుగునని మీరందరు. నేనిపుడే ఈ వృక్షమును దాని ఫలితముతో, ఈ సూర్యుడిని దాని ప్రకాశముతో గుర్తింతురని దీని సమాధానమిచ్చి యున్నాను. ఈ సందేశమును నేను మీకందించితిని. దీనిని స్వీకరించుట మీ ఇష్టము. నా మాటలను జ్ఞప్తియందుంచుకొనుము. లేదా మరిచిపొమ్ము.

جیتے جی قدر بشر کی نہیں ہوتی پیارو
یاد آئیں گے تمہیں میرے سخن میرے بعد

అనగా బ్రతికి యుండగా మానవునికి గౌరవము లభించదు.
నా వచనములు నా తరువాత మీకు జ్ఞప్తికి వచ్చును.

# ఇస్లాంలో ఏర్పడిన వర్గపోరు గురించి ఒక (పారసీక) విషాద పద్యము

(1) ప్రతి ధార్మికుని కండ్లు రక్తపు కన్నీరు కార్చుట సముచితము. ఇస్లాం ఆందోళనకర స్థితిపై, ముస్లిములు కరువులో కూరుకు పోతున్నందుకు.

(2) దేవుని ధర్మము ఘోరమైన భయంకరమైన ప్రమాదములో చిక్కుకొన్నది. అవిశ్వాసము, అధర్మము వలన ప్రపంచములో తీవ్ర పీడనము ఏర్పడినది.

(3) ప్రతి మేలు, పుణ్యమును కోల్పోయిన మనసు గల వ్యక్తి సైతం ఉత్తమ ప్రవక్త వ్యక్తిత్వంలో లోపాలు ఎత్తిచూపుతున్నాడు.

(4) తాను స్వయంగా అపవిత్ర కారాగారములో బంధీ అయిన ఖైదీ కూడ పవిత్రుల నాయకుల స్థాయిని కించపరుస్తు నిందిస్తున్నాడు.

(5) పాపిష్టుడు, దుష్టుడైన వ్యక్తి ఈ అమాయకునిపై బాణములు విసురుతున్నాడు. కావున ఆకాశము భూమిపై రాళ్లను వర్షించుట సముచితమగును.

(6) మీరు చూస్తుండగానే ఇస్లాం మట్టిలో కలిసి పోయెను. అటులైనచో ఓ ధనికులారా! మీరు అల్లాహ్ వద్ద ఏ సాకు చూపగలరు.

(7) యజీద్ సైనికుల వలె నలు వైపుల అవిశ్వాసము ఉత్సాహము లో వున్నది. సత్య ధర్మము జైనుల్ ఆబిదీన్ వలె వ్యాధిగ్రస్తుని గా నిస్సహాయునిగా వున్నది.

(8) ధనికులు ఐశ్వర్యము, మనోహరములో నిమగ్నమై వున్నారు. అందమైన స్త్రీలతో ఆనందముగా నృత్యమాడుతున్నారు.

(9) ధార్మిక విద్యావంతులు మానసిక ఉద్రేకముల కారణంగా పరస్పరం జగడమాడుతున్నారు. సత్పురుషులు ధార్మిక అవసరాల పట్ల బొత్తిగా నిర్లక్ష్యము వహిస్తున్నారు.

(10) ప్రతి ఒక్కరు తుచ్ఛమైన స్వలాభము కొరకు ఒక పార్శ్యమును అవలంభించుచున్నారు. అందుకే ఈ ధర్మ పార్శ్యము ఖాళీగా యున్నది. ప్రతి శత్రువు దాడి చేయుటకు ప్రయత్నిస్తున్నాడు.

(11) ధర్మ పరిస్థితి దిగజారి పోవుచున్నది. మీరు నాశనమగు జగత్తులో మునిగి యున్నారు. ఓ ముస్లింలారా! ఇదేనా ముస్లింల చిహ్నాము.

(12) మీ దృష్టిలో ప్రపంచ భవనము చాలా దృఢమైనదా? లేదా పూర్వమున్నవారి మరణ ఆలోచన మీ హృదయాలలో నుండి దూరమైనదా?.

(13) అశ్రద్ధ వహించు ఓ మనుజులారా! మరణ సమయం ఆసన్నమైనది. దీనిని గూర్చి చింతించుము. అందమైన ప్రియురాళ్ల తో మద్యపానము సేవించు కాలమెంత వరకు సాగును.

(14) ఓ జ్ఞానవంతుడా! తన నైజమును ప్రపంచ బందీగా చేయకుము. లేనిచో మరణ సమయం ఆసన్నమైనప్పుడు చాలా కఠినముతో కూడిన కష్టములు ఎదురవ్వును.

(15) శాశ్వత ఆనందమును రక్షకుడైనా అల్లాహ్ నుండి పొందుటకు, నాశనము గాని సౌందర్య ప్రియున్ని వీడి మరెవరికి

నీ హృదయాన్ని సమర్పించెదవు.

(16) అతని మార్గమును అనుసరించువాడు బుద్ధిమంతుడు. ఈ సుందర ప్రియుని ప్రేమలో మునిగిన వాడు తెలివైనవాడు.

(17) అతని ప్రేమ గల పావన పాత్ర అమృతము. దానిని త్రాగిన వాడు ఎన్నడు మరణించడు.

(18) ఓ సోదరుడా! ఈ తుచ్ఛమైన జగత్తును ప్రేమించకుము. దీని ప్రతి బిందువులో విషం నిండి యున్నది.

(19) నీకు వీలున్నంత వరకు ధనము, ప్రాణముతో ధర్మము కొరకు పోరాడుము. అట్లు చేసినచో అల్లాహ్ వైపు నుండి ఆహ్లాదకరమైన బహుమతి పొందవచ్చును.

(20) నీ ధర్మములో గల కాంతిని తమ కర్మల ద్వారా నిరూపించుము. యూసుఫ్‌కు మనసిచ్చినప్పుడు అతని జన్మభూమి అయిన కన్అన్ దారి ననుసరించుము.

(21) ఈ ధర్మము సర్వ ధర్మముల వారికి కేంద్రముగా నుండెను. శాపగ్రస్తుడైన షైతాన్ నుండి ఇదొక జగత్తును స్వతంత్రమును కల్గించిన దినమును జ్ఞప్తియందున్నవి.

(22) జ్ఞానకాంతితో అది జగత్తును సువార్తనమును వ్యాపింప జేసి యుండెను. గౌరవమర్యాదల మూలానా అది ఆకాశమును అదిరోహించి యుండెను.

(23) ప్రతి మూర్ఖుడు గురుత్వము గల ధర్మమును అబద్ధీకరించు కాలమిప్పుడు దాపరించినది.

(24) లక్షల మంది తెలివి తేటలు లేనివారు ధర్మమును వీడిరి. లక్షల మంది మూర్ఖులు మోసగాళ్ళకు దాసులైరి.

(25) ధర్మ సంబంధములో ముస్లింలు ధైర్యము, అభిమానమును అవలంభించుటకు సహకరించనందులకే వారికి ఈ అవమానము,

పరాభవము కలిగెను.

(26) ముస్తఫా ధర్మమును ఒక జగత్తు తిరస్కరించినను, గర్భములో నున్న ఒక శిశువు చలించి నంతగా కూడ వారు అభిమానంలో చలించరు.

(27) ప్రతి క్షణం వారు ఈ తుచ్ఛమైన జగత్తులో మునిగి యుందురు. వారి ధనము స్త్రీలు, కుమారుల కొరకు ఖర్చు చేయు చుందురు.

(28) పాపము సిగ్గు మాలిన సమావేశాలకు వీరు అధ్యక్షులుగా యుందురు. పాపాత్ముల సమాజంలో వారు రత్నముల వలే మెరియు చుందురు.

(29) మద్యపాన రసికులు కాని వారు, మార్గదర్శన మెరుగని వారు ధర్మమును అపహాస్యము చేయుచూ మద్యపాన రసికుల సహవాసమును అవలంభింతురు.

(30) ముందు వారిని ప్రేమించువాడు, ఆ జాతి హృదయము నందు సన్మిత్రుల విశ్వాసమును చూడనప్పుడు వారితో విముఖు డయ్యెను.

(31) వారి భోగ భాగ్యముల కాలమైతే గడిచి పోయెను. వారి కర్మల దౌర్భాగ్యము నేడు ఈ దినములను తెచ్చెను.

(32) పూర్వము కల్గిన పురోగతి ధర్మ రక్షణ మార్గమునవలంభించి నందుకు కల్గియుండెను. ఎప్పుడు కల్గినను నిశ్చయముగా ఈ మార్గమును అవలంభించినప్పుడే కల్గును.

(33) ఓ అల్లాహ్ నీ సహాయ సమయము ఎప్పుడు వచ్చును. మేము మరల ఆ శుభ దినములు, సంవత్సరములు ఎప్పుడు చూసెదము.

(34) అహ్మద్ ధర్మమును గూర్చి, ధర్మ విరోధుల పెరుగుదుల,

ధర్మ సహాయకుల కొరత, ఈ రెండు నా ప్రాణమును హరించు చున్నవి.

(35) ఓ అల్లాహ్! త్వరగా రమ్ము! నీ సహాయ వర్షమును మాపై కురిపించుము. లేనిచో ఓ నా ప్రభువా! ఈ అగ్నిమయ ప్రాంతము నుండి నన్ను ఎత్తుకొని వెళ్ళుము.

(36) ఓ అల్లాహ్ ఆకాశము నుండి అనుగ్రహ కాంతిని వెదజల్లి, ప్రకాశవంతమైన సంకేతములను ప్రదర్శించి, దుర్మార్గుల కన్నులను కూడ ప్రకాశింప జేయుము.

(37) నాకు నీవు ఈ హృదయార్ద్రత స్థితిలో సత్యమును ప్రసాదించితివి. ఇప్పుడు నన్ను నీవు అనుర్వుడిని చేయుదువని ఈ స్థితిలో మరణమిత్తువని నేను నమ్మను.

(38) సన్మార్గుల వ్యవహారము ఎప్పటికి అసంపూర్తిగా యుండదు, సన్మార్గుల వెంట అల్లాహ్ సహాయము గోప్యముగా నుండును.

# ఆక్షేపితుల కొరకు బహిరంగ ప్రకటన

వర్తమాన కాలము నందు వివిధ వర్గములు, భిన్నాభిప్రాయము గలవారు ఇస్లాం లేదా పవిత్ర ఖుర్ఆన్ బోధపై లేదా మన నాయకులు, యజమాని గౌరవనీయులైన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆక్షేపించు లేదా మా దివ్య బోధ ప్రకటనల గూర్చి వారి హృదయాలలో అనుమానాలు గాని, భ్రమలు గాని యున్నచో వాటన్నిటిని ఒక సంచిక రూపములో వరుస క్రమముగా ఇవ్వవలెనని మేము సంకల్పించితిమి. కనుక సాధారణముగా క్రైస్తవులు, హిందువులు, ఆర్యులు, యూదులు, అగ్నిని పూజించువారు, నాస్తికులు, బ్రాహ్మణులు, తత్వజ్ఞానులు, వ్యతిరేక అభిప్రాయము గల ముస్లింలు మొదలగు వారిని సంబోధించుచు ఈ ప్రకటన చేయునదేమనగా ఇస్లాం గూర్చి, పవిత్ర ఖుర్ఆన్, మా నాయకులు, యజమాని మార్గదర్శి సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి లేదా స్వయముగా మా గురించి, మా దేవదత్త పదవిని గూర్చి, మా ఆకాశవాణుల గూర్చి ఎవరికైనా ఏదేని అభ్యంతరమున్నచో సత్యమును గోరు వారైనచో ఆ అభ్యంతరములన్నియు అందమైన లిపిలో లిఖించి మా వద్దకు పంపుట అతని కర్తవ్యము. ఎందుకనగా అభ్యంతరాలన్నిటిని

ఏకము చేసి ఒక సంచికలో ప్రతి దాని సమాధానము సవివరముగా ఇవ్వవలెనని మా సంకల్పము.

మార్గదర్శనము పొందువానిని అల్లాహ్ కరుణించుగాక!

**ప్రచురణకర్త**

విధేయుడు: మిర్జా గులాం అహ్మద్ - ఖాదియాని
జిల్లా గుర్దాస్‌పూర్, పంజాబ్
10 జమాదివుస్సాని 1308 హిజ్రి సం॥

# ప్రకటన

ఈ సంచికతో మరో రెండు సంచికలు రచించబడినవి. అవి కూడ ఈ సంచిక భాగములే. కనుక ఈ సంచిక నామము 'ఇస్లాం విజయం', అని నిర్ణయించబడగా రెండవ దాని నామము 'ఉద్దేశ వివరణ', మూడవ దాని నామము 'అపోహల నివారణ' అని పెట్టబడెను.

**ప్రచురణకర్త**

మిర్జా గులాం అహ్మద్ – ఖాదియాని